H. 426 Andhra Janatha Hyderabad

4 పేజీలు 7 నయాపైసలు

సర్వకొత్త రంగులు * సర్వకొత్త డిజైన్లు
* సర్వకొత్త మేళవింపులు
కటాన్ సిల్కు చీరలు
KATAN SILK SARREES
మా వద్దదొరుకును
బుల్ చంద్ అండ్ కో
"సిల్కు ప్యాలెస్", ఆబిడ్ రోడ్, ఫోన్: 42288
(Khan & Sons)

200284

ఆంధ్రజనత

సంపాదకుడు: కె.యస్. సుబ్రహ్మణ్యం



సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం, 21-6-1959 సంచిక 885

ఆంతరంగిక, వైదేశిక వ్యవహారాలలో సంపూర్ణ స్వేచ్ఛ

టిబెట్ సమస్య పరిష్కారానికి దలైలామా సూచన

1956 నుంచి చైనావారు 65 వేల మందిని హతమార్చారని ఆరోపణ

ముస్సూరీ, జూన్ 20

ప్రస్తుత టిబెట్‌నూ, అమ్డో, ఖామ్‌చెనీస్ రాష్ట్రాలను కలిపి, 1.50 పూర్వావలె అంతరంగిక, విదేశాంగవ్యవహారాలలో కూడా స్వాతంత్ర్యంగల విస్తృత టిబెట్ రాజ్యం నిర్మించబడాలని దలైలామా నేడు కోరారు.

రెండు వారాల క్రితం టిబెట్‌మంచి పారిపోవడం తర్వాత తొలిసారి విలేకరుల గోష్ఠిలో ప్రసంగించిన దలైలామా ఉపన్యాస కార్యక్రమాన్ని గురించి తాము ఇంకా నిర్ణయాలేమీ తీసుకోలేదని. అయినప్పటికీ భారత దేశంలో నిరవధికంగా ఉండిపోవాలని కూడా తమ ఉద్దేశం కాదని చెప్పారు.

"అయితే 1950కి పూర్వం టిబెట్‌ను అనుభవించిన హక్కులు, అధికారాలను లభించిన తర్వాతనే నేను లాసాకు తిరిగి వెడతాను"ని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ టిబెట్ సమస్యను పరిష్కరించటానికి భారత, చైనీస్ ప్రధానుల సమావేశం జరిగితే వారించ దగినదేనని అన్నారు. కాని అలాంటి సమావేశం ఏర్పాటు చేయాలని పలువురు ఇస్తూ శ్రీ చౌ-ఎన్ లైకి తాము విజ్ఞప్తి లేమీ పంపదలచుకోలేదని అయన అన్నారు.

1950 వంతత్సరపు సినో-టిబెటన్ ఒడంబడికను చైనా టిబెట్‌పై బలవంతంగా రుద్దిందని దలైలామా ఆరోపించారు. ఆతర్వాత చైనా సేనలు టిబెట్ స్వతంత్ర ప్రతిపత్తిని భంగపరుస్తూ ప్రవర్తించి ఘోరమైన దురాక్రమణకు పాల్పడ్డారని అయన అన్నారు.

టిబెట్‌ను రక్షించి, నిర్బంధ వసూళ్ళు ప్రజలనుపట్టి వారు ఉపయోగించిన పదాలను వారాహంసలు పెట్టారు, అస్తిపాస్తులను తగిలబెట్టడం, ప్రముఖ వ్యక్తులను తగిలబెట్టడం మొదలగునవి టిబెట్‌లో జరిగాయని అయన అన్నారు. "రాజాజీ నిరాశా పడుడు"ని శ్రీ కె. డి. మాలవ్యా అన్నమాట నిజమేనని, ఎందువల్లనంటే తమకు కాంగ్రెస్ పార్టీని గూర్చి వైరాగ్యం కలిగినమాట నిజమేనని అయన అన్నారు. స్వతంత్రపార్టీ సభ్యులను పదవులుదొరికే అవకాశం లేదు గనుక, ఆ పార్టీకి భవిష్యత్తు లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రకటించిన అభిప్రాయంతో కూడా ఏకీభవిస్తున్నానని అయన అన్నారు.

సహకార సేద్యంపై రాష్ట్రపతి అభిప్రాయాలు

రాజాజీ వ్యాఖ్య

మద్రాస్, జూన్ 20

సహకార సేద్య విధానాన్ని గూర్చి తరచలేక రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కూడా సందేహాలను వ్యక్తం చేయటంవల్ల స్వతంత్ర పార్టీకి భవిష్యత్తు కలదన్న విశ్వాసం బలపడినదని శ్రీ సి. రాజాగోపాలాచారి నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

సహకార సేద్య విధానాలను అమలు జరపాలన్న ప్రభుత్వపట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాసినట్లుగా నిన్నటి దినం "హిందుస్థాన్ టైమ్స్" పత్రిక ప్రకటించిన ఒక వార్తను పురస్కరించుకొని రాజాజీ పై విధంగా వ్యాఖ్యానించారు.

ఇదివరకు ఎన్నడూ లేకపోయినట్టు రాష్ట్రపతి ప్రధానమంత్రికి లేఖ వ్రాసిన ఘటనగా స్వతంత్ర పార్టీని వ్యతిరేకించి ఆరోపణ, ప్రభుత్వాన్ని వ్యతిరేకించినట్టు బలపరచవలసిన కార్యక్రమ మన అందోళనపై వ్రాసినట్టుగా రాజాజీ అన్నారు.

స్వతంత్రపార్టీ ఈ వెలలోనే త్వరలో అవతరించగలదని అయన చెల్లించారు.

స్వతంత్రపార్టీ లక్ష్యాలను గూర్చి అడిగిన విలేకరులకు బదులు బహిరంగ సభలో వివరించారు.

తన ప్రయత్నాలపై విమర్శలను ప్రస్తావించి, తనను, తన అనుచరులను సూయవుశ్శుటానికి ప్రయత్నాలుజరుగుతున్నాయని రాజాజీ అన్నారు. అట్టి ప్రయత్నాలు తనను అచేతనుడిని చేయటానికి బదులు త్వరలో మరింత శక్తి సమకూర్చి కలిగించాయని అయన అన్నారు.

కొందరు ఏ అభిప్రాయంతో విమర్శించినప్పటికీ వారు ఉపయోగించిన పదాలు మాటి వాడినట్టు తనకు తగిలాయాయని అయన అన్నారు. "రాజాజీ నిరాశా పడుడు"ని శ్రీ కె. డి. మాలవ్యా అన్నమాట నిజమేనని, ఎందువల్లనంటే తమకు కాంగ్రెస్ పార్టీని గూర్చి వైరాగ్యం కలిగినమాట నిజమేనని అయన అన్నారు. స్వతంత్రపార్టీ సభ్యులకు పదవులుదొరికే అవకాశం లేదు గనుక, ఆ పార్టీకి భవిష్యత్తు లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రకటించిన అభిప్రాయంతో కూడా ఏకీభవిస్తున్నానని అయన అన్నారు.

సైన్యం సంఖ్యను తగ్గించకోవాలని పాకిస్థాన్‌కు సలహా

షికాగో, జూన్ 20

పాకిస్థాన్ తన సాయుధ దళాల సంఖ్యను కొంత తగ్గించాలని అమెరికా కోరినట్టు అమెరికన్ వైమానిక దళాధిపతి జనరల్ థామస్ డి. వైట్ వెల్లడించినట్టు తెలుస్తున్నది.

"అయితే పాకిస్థాన్ సైనికులు ఉత్తమ శ్రేణికి చెందినవారని, అవసరం వచ్చినప్పుడు మనకు తోడ్పడగల మిత్రులలో వారిని లెక్కించుకోవచ్చును"ని అయన అన్నారు.

గత మే 18వ తేదీన సెనెట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ జనరల్ వైట్ పై విధంగా అన్నారు.

ఐసెన్‌హోవర్‌తో రష్యా ఉపప్రధాని చర్చలు

జెనీవా, జూన్ 20

సోవియట్ ప్రధాని శ్రీ ఫ్రోల్ కోజ్లోవ్ తన అమెరికా పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో రెండు గంటలసేపు సంభాషణలు జరుపుకున్నారని ఇక్కడ అమెరికన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

వాషింగ్టన్, జూన్ 20వ అమెరికా వెడుతున్నారు

జోధ్పూర్‌లో పోలీస్ కాల్పులు

ఒకరు మరణం

జోధ్పూర్, జూన్ 20

నిన్న రాత్రి అరెస్టుచేయబడిన 32 మంది వ్యక్తులను విడిపించే ప్రయత్నాలలో జోధ్పూర్ పోలీస్ స్టేషన్‌పై దాడికి పూనుకొన్న దౌర్జన్య మూకలపై పోలీసులు నేడు కాల్పులు జరపగా ఒకడు మరణించటం, మరో ఇద్దరుగాయపడటం జరిగినది.

అస్సాం పోలీస్ బటాలియన్‌కు చెందిన ఒక సభ్యుడికి తుపాకి గుండు తగిలినది. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నది.

గుంపు రాళ్ళను, ఇటుకి రెడ్డలను నిర్దాక్షిణ్యంగా ఉపయోగించి పోలీసు స్టేషన్‌కు చాలా నష్టం కల్గించినది. వారు తుపాకులు ఉపయోగించారో లేదో అధికారి ప్రతినిధి చెప్పలేకపోయాడు. గాయపడిన పోలీసు ఉద్యోగికి తగిలిన గుండు ఎక్కడిదో కూడా అయన చెప్పలేక పోయాడు.

అల్లరి జరిగిన ప్రాంతంలో 144 వ సెక్షన్ అమలు పరచబడింది.

అలీగఢ్, జూన్ 19

పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ రాగ సమావేశం జరగదని చెప్పలేమని ప్రస్తుతం ఇది ఊహామాత్రమే అయినప్పటికీ, ఊహ కార్యరూపం దరించే అవకాశం లేకపోలేదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

మద్రాసు రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సమ్మె సంకల్పం

మద్రాసు, జూన్ 20

మద్రాసు రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు, ప్రెస్ కార్మికులు తలపెట్టిన ఒక రోజు సానుభూతి సమ్మె విరమించబడ తుందనిఆశిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ నేడు ప్రకటించారు.

మద్రాసులోని ఎక్స్‌ప్రెస్ గ్రూపు ఉద్యోగులపట్ల సానుభూతి సూచకంగా జూన్ 24 వ తేదీనాడు రాష్ట్రంలోని అన్నిపత్రికలలోని కార్మికులు, వర్కింగ్ జర్నలిస్టులు సమ్మెచేయాలని, మద్రాస్ జర్నలిస్టుల యూనియన్ కోరినది. ఎక్స్‌ప్రెస్ గ్రూపు ఉద్యోగుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు గైకొన్నదని, ఈ సమయంలో సానుభూతి సమ్మెజరపటం తగదని శ్రీ వెంకటరామన్ యూనియన్ ప్రతినిధులకు చెప్పినారట

ఆంధ్ర ప్రభ పత్రిక అక్రమ ముద్రణ

భారత్ ముద్రణాలయంపై పోలీసుల దాడి

విజయవాడ, జూన్ 20

"ఆంధ్ర ప్రభ" పత్రికను అక్రమంగా అచ్చువేసినందుకు విజయవాడ నగర పోలీసులు నిన్న భారత్ ముద్రణాలయంపై దాడిజరిపి ప్రెస్ యజమాని, పబ్లిషర్ వాఖ్యాలాలు తీసుకొన్నారు. ప్రభ పూర్వపు ప్రింటర్ పాండురంగ ప్రింటింగ్ వర్క్స్ యజమాని వాఖ్యాలం కూడా తీసుకోబడింది.

పాండురంగ ప్రింటింగ్ వర్క్స్‌లో ముద్రణాయంత్రం చెడిపోయినందున ఆంధ్రప్రభ పబ్లిషర్స్ లిమిటెడ్ భారత్ ముద్రణాలయంలో అచ్చువేస్తున్నారు.

ఆంధ్రప్రభను "బినామీ" కంపెనీగా బదిలీ చేసినందుకు నిరసనగా గత 55 రోజుల నుంచి ఉద్యమం కొనసాగిస్తున్న జర్నలిస్టు యూనియన్ సభ్యులు ఈ అక్రమాన్ని గురించి ఫిర్యాదుచేయగా పోలీసులు పై చర్య గైకొన్నారని తెలుస్తున్నది.

వైయిల్ (నిమ్లూహిల్స్) జూన్ 19

పంజాబ్ విద్యాశాఖ నిర్వహిస్తున్న స్వీయసంస్కృతిసంస్థ విద్యార్థులసభలో ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రసంగించారు ప్రజల సంక్షేమానికి జరిగే విస్తృత్మకృషి జరపాలని ఆయన ఉద్బోధించారు.

మంత్రివర్గ నిర్ణయాలు రేపు ప్రకటన

ఉపసంఘం సిఫార్సులలో "ఇంచుమించు" అన్నీ ఆమోదం

("ఆంధ్రజనత" విలేఖరి)

హైదరాబాద్, జూన్ 20

నాన్‌గెజిటెడ్ తదితర తక్కువ వేతనాలుపొందే ఉద్యోగుల జీత భత్యాల గురించి రాష్ట్ర మంత్రివర్గం నేడు తుది నిర్ణయాలు గైకొన్నది. కాని వివరాలు సోమవారంనాడు ప్రకటించబడతాయని మంత్రి వర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి విలేకరులకు చెప్పారు.

మంత్రివర్గం తీసుకొన్న నిర్ణయాలు ప్రభుత్వోద్యోగులందరికీ సంతృప్తి కల్గిస్తాయని ముఖ్య మంత్రి ఆశాభావాన్ని ప్రకటించారు.

ఈ నిర్ణయాలలో గ్రేడులు, నగర భత్యం, ఇంటిఅద్దె అలవెన్సు ఇత్యాది వివరాలు చాలా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అప్పటికప్పుడు వాటి వివరాలు చెప్పటం కాని, ప్రభుత్వం ఇంత మొత్తం ఖర్చుచేయటానికి నిర్ణయించినదని కాని చెప్పటం సాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ వివరాలను ప్రభుత్వశాఖ సిద్ధపరుస్తున్నదని ఆయన అన్నారు. ఇవన్నీ కూడా సోమవారం నాడు పత్రికలకు అందజేయబడగలవని ఆయన అన్నారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్య మంత్రి మంత్రివర్గ ఉపసంఘం ఏకైక సభ్యుడైన శ్రీ కె. వి. రంగారెడ్డి చేసిన సిఫార్సులను "ఇంచుమించు" అన్నిటినీ ప్రభుత్వం అంగీకరించినదని ముఖ్యమంత్రి అన్నారు.

బిహ్మానందరెడ్డి కమిటి నివేదికలోని అవకతవకలను తొలగించటానికి, ఎస్.టి.ఓ.ల ఇతర ఇబ్బందులను పరిశీలించటానికి మంత్రివర్గ ఉపసంఘం నియమించబడినది ఈ ఉపసంఘం సమర్పించిన సిఫార్సులపై నిన్నటినుంచి మూడు సార్లు సమావేశాలు జరిపి, మంత్రివర్గం నిర్ణయాలు గైకొన్నది.

ప్రభుత్వ నిర్ణయంకోసం ఎన్. జి. ఓ.లు ఎంత ఆతృతతో ఎదురు చూస్తున్నారో చెప్పటానికి ఈ రోజు పెద్దమేట్ శనివారం కారణంగా సెలవు దినం అయినప్పటికీ ప్రభుత్వ నిర్ణయం వివరాలను తెలుసుకోటానికి ఎన్. జి. ఓ.లు పెద్ద సంఖ్యలో సచివాలయావరణంలో ప్రోగయ్యారని చెప్పితే చాలు.

ఎన్ఎస్ఎస్ విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు: నగర భత్యం అయాపట్ట ప్రాంతాల జనాభానుబట్టి నిర్ణయించబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుతమున్న ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసం అలాగే ఉంటుందని ఆయన అన్నారు.

ఉపసంఘం ప్రతి శాఖ గురించి కొన్ని చోట్ల వేరేరు విభాగాల గురించి వేర్వేరు సిఫార్సులు సమర్పించినదని. వేదిక ఎంత సమగ్రంగా ఉన్నదంటే దానిని పరిశీలించి తుది నిర్ణయం గైకొనటానికి మంత్రివర్గం ఒకరోజంతా కేటాయించవలసి వచ్చిందని ఆయన అన్నారు

ఉద్యమం విరమించే ప్రసక్తే లేదు

ప్రధాని కేరళ పర్యటన అవసరమని ప్రతిపక్ష నాయకుల ప్రకటన

త్రివేంద్రం, జూన్ 20

పి.ఎస్.పి. నాయకుడు శ్రీ పట్టం థానుపిళ్ళై, విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నాథ్ పద్మనాభన్ నాయకత్వంలో తరోజున ఎన్నడూ కనీవినీ ఎరుగనంత పెద్ద ఊరేగింపు తీయబడింది. ఊరేగింపు అఖండ సభ రూపం ధరించింది.

సభలో కాంగ్రెసు, పి.ఎస్.పి., ఆర్.ఎస్.పి. పార్టీలవారు పాల్గొన్నారు.

ఈ ప్రదర్శనలు, సమావేశాలు "మృత వీరులదినం" సందర్భంగా ఏర్పాటుచేయబడినవి. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఊరేగింపును, సభా కార్యక్రమాన్ని తిలకించారు.

సభకు శ్రీ థాను పిళ్ళై అధ్యక్షత వహించారు.

తమ ప్రసంగంలో ఆయన ప్రధాని నెహ్రూ కేరళ పర్యటనకు ఎందుకు వస్తున్నారో అర్థం కావటం లేదని అన్నారు అసలు ఆయన రావలసిన అవసరమే లేదు రాష్ట్రపతిని పరిపాలనాధికారాలు స్వీకరించమని సలహా ఇచ్చి ఢిల్లీ నుంచే ఆయన సమస్యను పరిష్కరించవచ్చు. ప్రజలు ఐక్యంగా ఉండి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని

[మిగతా 4 వపేజీలో]

ఢేబర్ కేరళ పర్యటన సమాప్తి

ఇందిరా గాంధీకి పరిస్థితి వివరణ

త్రివేండం, జూన్ 20

కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాల్గొంటించిన ప్రత్యక్ష చర్యలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం రాష్ట్ర కాంగ్రెస్ వారులకు సలహా ఇవ్వవలదన్న వార్తపై వ్యాఖ్యానం చేయటానికి శ్రీ ఢేబర్ నేడు నిరాకరించారు.

కేరళ పరిస్థితిని స్వయంగా పరిశీలించటానికి కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీచేత పంపబడిన శ్రీ ఢేబర్ రాష్ట్రంలో రెండురోజులుపర్యటన పూర్తయిన తర్వాత పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ తమ నివేదికను కాంగ్రెస్ అధ్యక్షురాలికి సమర్పిస్తామని అన్నారు

"ఈ విషయం మేము ఢిల్లీలో సమావేశం జరిపిన వెంటనే తుది నిర్ణయాన్ని ప్రకటించగల"మని అయన అన్నారు

ప్రత్యేకమయిన ఆదేశాలేవీ ఇవ్వబడలేదు గనుక, తమతో జరిపిన చర్చలు కృష్ణా హైకమాండ్‌నుంచి ఆదేశాలు వచ్చేవరకు ఎలాటి వైఖరి అవలంబించవన్న విషయం కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ వారే నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి ఇక్కడికి వచ్చి స్వయంగా పరిశీలించటంలో ఆయనకు సంపూర్ణ సహాయ సహకారాలు ఇవ్వబడతాయని, ఈ లోగా పరిస్థితిని క్లిష్టం చేయరాదని ప్రతివాడు సహకరించాలని కోరుతాడు" అని ఆయన అన్నారు.

ప్రధాని కేరళ పర్యటనకు రావటం సమర్థించదగిన విషయమని, ఆయన రాకవల్ల కేరళ ప్రజలకు లాభం కల్గుతుందని శ్రీ ఢేబర్ అన్నారు.

పరిస్థితి దిగజారటానికి బాధ్యత ప్రభుత్వానిదే

కేరళలో ప్రస్తుత పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉన్నదని, రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలు ఉండాలని కోరే వారంతా ఈ విషయాన్ని త్వరగా పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రెండు రోజుల పర్యటనతో తమకు స్పష్టమైందని ఆయన అన్నారు పరిస్థితి ఇలా త్వరితగతిచేయటానికి కేరళ ప్రభుత్వం అధికార పార్టీ బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్రంలో ఉన్నవుమయ్యే పరిస్థితులను ఎదుర్కొనటానికి రాజ్యాంగానికి అధికారాలులేవని అనుకోటానికి ఆస్కారం లేదని ఆయన అన్నారు రాజ్యాంగం పట్టులకు చాలా సమాయత్తమైనదు ప్రధాన మంత్రి, కేరళ ప్రభుత్వం ఈ విషయంపై ప్రజలలో ఏర్పడిన అభిప్రాయాలను గమనించాలి. ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగానడిచినంతమాత్రాన సరిపోదు. రాజ్యాంగం సమర్థవంతమైనదని, ప్రజలలో విశ్వాసాన్ని కూడా కల్గించగలగాలని ఆయన అన్నారు

పరిస్థితి స్వయంగా కేరళ వచ్చి ఇక్కడి పరిస్థితి చూడటం మంచిదని విస్తృతసమయంలో ఉద్దేశాలను రెచ్చగొట్టే మాటలు అని పరిస్థితి మరింత దిగజారేటట్టు చేయటం తమకు ఇష్టంలేదని ఆయన అన్నారు

ఇందిరాగాంధీతో ఢేబర్ సంభాషణలు

మద్రాసు: నూ ఢిల్లీ నుంచి నేడు ఇక్కడికి వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ త్రివేండం నుంచి ఢిల్లీ వెళుతూ ఇక్కడికి వచ్చిన శ్రీ ఢేబర్‌తో విమానాశ్రయంలో కలుసుకొని 40 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు. ఢేబర్ కేరళలో తాను చూచిన విషయాలన్నీ ఆమెకు వివరించారు.

అతర్వాత విలేకరులతో ముచ్చటిస్తూ శ్రీమతి గాంధీ, ఢేబర్ తమ సంభాషణ ప్రధానంగా వెల్లడించినది అయితే తామిద్దరూ ఎలాటి వ్యాఖ్యానాలు చేయదలచుకోలేదని అన్నారు.

[మిగతా 4వ పేజీలో]

జెనీవా చర్చలు

జూలై 13 నాటికి వాయిదా

జెనీవా, జూన్ 20

అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ఈ రోజున 10 నిమిషాల సేపు చర్చలు జరిపిన అనంతరం గత 6 వారాలుగా జరుపుతున్న తమ సమావేశాలను జూలై 13 వ తేదీ నాటికి వాయిదా వేయటానికి అంగీకరించినట్టు ఒక పదాలు కల ఒక సంయుక్త ప్రకటనలో తెల్పబడింది.

గత 41 రోజులు జరిగిన చర్చలలో అనేక విషయాలపై విదేశాంగమంత్రులు తమఅభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొన్నారని, ఇంకా సంప్రదింపులు, చర్చలు జరగటం అవసరమని వారు విశ్వసిస్తున్నారని ఆ ప్రకటనలో తెల్పబడింది. దానిలో శిఖరాగ్ర సమావేశాన్ని గురించి ప్రస్తావన కూడా చేయబడలేదు.

అప్పుడప్పుడు విఫలమై పోతుందేమో నన్న భయం కల్గించిన ఈ సమావేశం నేడు ప్రశాంతంగానే ఆగిపోయినది.

రష్యా చేసిన సరికొత్త ప్రతిపాదనలు సోవియట్ వైఖరిలో ఎట్టి మార్పును సూచించటంలేదని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలు నిన్న రాత్రి ఒక సంయుక్త ప్రకటన చేసాయి.

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీలో చీలికలు?

("ఆంధ్రజనత" విలేఖరి)

హైదరాబాద్, జూన్ 20

పి. వి. జి. రాజుగారి సోషలిస్టులు, చెన్నారెడ్డిగారి డెమోక్రాట్‌లు ఎంత హడావుడిగా ఏకమైనారో అంత తొందరగా విడిపోయే సూచనలు కనబడుతున్నవి.

సోషలిస్టు తిరుగుబాటుదారులు, కాంగ్రెస్ తిరుగుబాటుదారుల ఈ కలయిక ఎంతవరకు సఫలమవుతుందనే విషయంపై కొత్త పార్టీ అవతరించిన నాటినుంచే ఇరుపక్షాలవారు అనుమానాలు వ్యక్తపరచటం ప్రారంభించారు

తెనాలి సమ్మేళనంలో డెమోక్రాటిక్ నాయకులు చేసిన ప్రసంగాలు చూసే వారు సోషలిస్టులతో చేయికలిపినప్పటికీ వారి సువస్పంతా కన్సర్వేటివ్ పార్టీపైనే ఉన్నదని స్పష్టమవుతుంది. మాజీ మంత్రులు, కాంగ్రెస్ తిరుగుబాటుదారులు ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించటమే ఐక్యంగా కలవారు అయిన శ్రీయుతులు గౌతు లచ్చన్న, మర్రి చెన్నారెడ్డిగారలకు ఆచార్య ఎన్. జి. రంగా గుర్తుకువచ్చాడు

సోషలిస్టు డెమోక్రాటిక్ సమ్మేళనంలో ప్రారంభోపన్యాసంచేస్తూ శ్రీ పి. వి. జి. రాజు స్వతంత్రపార్టీ కన్సర్వేటివ్ పార్టీగనక ప్రస్తుత సామాజిక వ్యవస్థలో ఎలాటి మార్పులు చేయకుండా యథాతథంగా ఉంచాలని కోరుతున్నది గనక అది కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పార్టీగా వృద్ధి పొందజాలదని అభిప్రాయపడగా, డాక్టర్ చెన్నారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో రాజాజీ-రంగా-మసానీ పార్టీని బహుముఖాల ప్రశంసించి అహమ్మదాబాద్ మహాసభ అనంతరం ఆపార్టీతో తాము సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చునని సూచించారు.

కన్సర్వేటివ్‌లతో సంబంధాన్ని ఎస్. డి. పి. లోని సోషలిస్టులు సహించరన్న విషయం నిర్వివాదం. అది అటుంచి శ్రీ పి. వి. జి. రాజుతో పాటే డాక్టర్ లోహియాకు వ్యతిరేకంగా ధ్వజమెత్తిన సోషలిస్టు నాయకులలో కొందరు ఎస్. డి. పి. లో చేరలేదన్న విషయం గమనార్హం. వీరిలో ప్రముఖుడు శ్రీ

న్యూఢిల్లీ, జూన్ 19

తూర్పుపాకిస్థాన్ మంత్రివర్గ నిర్వాసులలోనుండి దండకారణ్య ప్రాంతంలో పర్యాటు చేయబడుతున్న ప్రాజెక్టుకు నాను రక్షణమంత్రిత్వశాఖ పునరావాస సౌకర్యాల మంత్రిత్వశాఖకు 16 ట్రాక్టర్లను సప్లయి చేసినది.

వస్త్రాలకు ధరలు నిర్ణయించి ఉంచిన ఒకే ఒక షాపు
విజై సేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, మొదటి అంతస్తు, క్లాక్ టవర్ ఎదుట, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

Alterations
to Clothes Undertaken at
VERY MODERATE CHARGES
Fashions
ELECTRIC DRY-CLEANERS
KINGSWAY, PARADISE
NAMPALLY, NEAR

వికారినామ సంవత్సరం
ఆదివారం, జూన్ 21, 1959
శ్వేత జ్యేష్ఠ పాడ్యమి
పాడ్యమి రా॥ 11-14
మూల మ॥ 8-31
పక్షం॥ 2-1 మొ॥ రా॥12-8 8మొ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

ఆదివారం, జూన్ 21, 1959

దక్షిణాఫ్రికాలో రాక్షస పరిపాలన

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానానికి సంబంధించి ఇటీవల అంతర్జాతీయ స్వతంత్ర ట్రేడ్ యూనియన్ సమాఖ్య వెల్లడించిన విషయాలను చూసినట్లయితే అక్కడి పరిస్థితి ఎంత భయంకరంగా ఉన్నదీ సులభంగా బోధ పడగలదు.

దక్షిణాఫ్రికాలో అంటరానితనం రోజు రోజుకు వృద్ధిమించి పోతున్నది. అతి స్వల్పమైన నేరాలకు కూడా పిన్నలనీ, పెద్దలనీ కొరడాలతో కొట్టి హింసిస్తున్నారు.

(ట్రేడ్ యూనియన్ సమాఖ్య వెల్లడించిన వివరాల ప్రకారం 1956 లో 39 వేల మంది బాల నేరస్తులు కొరడాలతోకొట్టి హింసించబడ్డారు.)

ఇక జైళ్లలో పరిస్థితి చెప్పాలంటే అది మాటలకు అందదు. కొరడా దెబ్బలకు గురి అయిన వారిలో చాలా మంది తిరిగి ప్రపంచాన్ని చూడటం ఇంచుమించు దుర్లభమే.

ఆఫ్రికన్ కార్మికుల గృహవసతి, రోజు వారీ కూలీలు, వారు చేసే పనికి సంబంధించిన నియమనిబంధనలు అతరాలా అమానుషంగా ఉన్నాయి. మనిషికీ మనిషికీ మధ్య కల్పించబడే తారతమ్యాన్ని చూడాలంటే దక్షిణాఫ్రికా వెళ్ళాలి.

అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ఇటీవల బ్రస్సెల్స్‌లో జరిపిన సమావేశంలో పై విషయాలన్నిటిని చర్చించి దక్షిణాఫ్రికాలో అనుసరించ బడుతున్న జాతి విచక్షణ విధానాన్ని ప్రపంచ ప్రజలంతా ఖండించాలని తీర్మానించినది దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఏ జాతికి చెందిన మానవునికైనా ఎంతో బాధ కలిగించటమే గాక, అతని ఆత్మ గౌరవానికి తీరని లోపం అని ఆ తీర్మానంలో పేర్కొనబడినది.

దక్షిణాఫ్రికాలో జరుగుతున్న రాక్షస పరిపాలనను గూర్చి ఇటువంటి తీర్మానాలు ఇంత వరకు అనేకసార్లు జరిగాయి ఆఖరికి ఐక్యరాజ్య సమితి కూడా అనేక తీర్మానాలు చేసింది. కాని ఫలితం మట్టుకు శూన్యం. తీర్మానాలు బుట్ట దాఖలా చేయబడి జరగవలసిన ఘోర కృత్యాలు మట్టుకు మరింత హెచ్చు స్థాయిలో సాగి పోతున్నాయి. రంగు జాతుల వారి పట్ల రోజుకొక విధమైన కొత్త కొత్త నిబంధనలు, నిర్బంధాలు అమలులోకి వస్తున్నాయి. జాతీయ కాంగ్రెస్ నాయకుల రాజకీయాలపై నిర్బంధాలు సరేసరి ఆఖరికి స్త్రీలు కూడా ఎక్కడికీ కదలటానికి వీలులేకుండా 'అనుమతి పత్రాలు' అమలులోకి వచ్చాయి. వాటిని భరించలేక ఆఫ్రికన్లు ప్రతిఘటిస్తే వారి మీద నిర్దాక్షిణ్యంగా తుపాకి కాల్పులు జరుగుతున్నాయి.

నిన్న గాక మొన్న దర్బాన్‌లో జరిగిన కాల్పుల విషయం తీసుకుంటే ప్రభుత్వం అనుసరిస్తున్న క్రూర విధానాలను భరించ లేక ఆఖరికి స్త్రీలుసైతం అక్కడ తెగించి ఏ విధంగా తుపాకి గుండ్లకు బలిఔతున్నదీ స్పష్టం కాగలదు. జరిగిన సంఘటనలకు కారణం ఏదైనప్పటికీ (కొన్ని వందల గ్యాలన్ల దొంగ సారాను పోలీసులు విధ్వంసం చేయటం వల్ల ఈ అల్లర్లు జరిగినట్టు రాయిటర్ వార్త) స్త్రీలు అనేక మంది గుంపులు గుంపులుగా బైల్దేరి పోలీసులతో ఘర్షణకు తలపడ్డారు. వారిపై తుపాకి కాల్పులు జరపటం, ఆతర్వాత అల్లర్లలో మగవాళ్ళు కూడా జేరి బస్సులు తగులపెట్టటం, రాకపోకలకు అవరోధాలు కల్పించటం మొదలయిన హింసా చర్యలు అనేకం జరిగాయి. శ్వేత జాతులవారు రాత్రికి రాత్రే ఇళ్ళు ఖాళీ చేసి నగరం విడిచి పారిపోయినట్టు కూడా తెలుస్తున్నది. పైగా ఈ అల్లర్లు నేటాల్ ప్రాంతానికి కూడా వ్యాపిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

పాపం పెరిగి పెరిగి బ్రద్దలైనట్టు దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ప్రజలు ఈ విధంగా కోపాగ్ని వర్షించటం సహజంగా రావలసిన పరిణామమే. ఇది ఇంకా ముందుముందు తీవ్ర రూపం ధరించి శ్వేత జాతి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో కూల్చి వేయడం కూడా ముమ్మాటికీ తథ్యం. అయితే ఈలోగా ఎంత రక్త పాతం జరుగుతుందో స్వాతంత్ర్య ప్రియులైన దేశాల వారంతా ఆలోచించాలి. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి శ్రద్ధగా ఆలోచించి రక్త పాతానికి దారితీయని విధంగా ఆఫ్రికన్ ప్రజల విముక్తికి సత్వర చర్యలు గైకొనాలి.

అంతర్జాతీయ కార్మిక సమ్మేళనం

వివిధ కమిటీలనుంచి పశ్చిమ రాజ్యాల ప్రతినిధుల నిష్క్రమణ

జెనీవా, జూన్ 19

నిన్నటిరోజున ఇక్కడ జరిగిన అంతర్జాతీయ కార్మిక సమాఖ్య సమ్మేళనంలోని వివిధ కమిటీలనుంచి పశ్చిమ రాజ్యాలకు చెందిన యజమానుల ప్రతినిధులందరు "వాక్ అవుట్" చేశారు.

పై సమ్మేళనంలో 80 దేశాలు ప్రాతినిధ్యం వహించినాయి.

పశ్చిమరాజ్యాలకు చెందిన యజమానులచే ఇంతకుపూర్వం కమిటీలలో సభ్యత్వం నిరాకరింపబడిన 11 మంది కమ్యూనిస్టుదేశాల ప్రతినిధులకు సభ్యత్వం కల్పించాలని ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక విచారణ సంఘం నిర్ణయించటంవల్ల పై విధమైన చర్య తీసుకోవటం జరిగిందని తెలుస్తున్నది.

కమ్యూనిస్టుదేశాలకు చెందిన యజమానుల ప్రతినిధులు నిసలైన యజమానులు కారని, ప్రభుత్వోద్యోగులని పశ్చిమ రాజ్యాలు వాదించినాయి.

ప్రత్యేక విచారణ సంఘ నిర్ణయాలు తిరుగు లేనివని, వాటిపైన సర్వసభ్య సమావేశంలో కూడా చర్చించటానికి అవకాశం లేదని తెలుస్తున్నది.

త్రిచూర్, జూన్ 19

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని పిజ్జ పిని పురస్కరించుకొని ఇక్కడ కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలు నేడు "అన్ కామలీ" దినం జరిపాయి. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో అన్ కామలీలో ప్రోలీస్ కాల్పులు జరపటంపై విచారణ జరగాలని తీర్మానించబడినది.

చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

కేంద్ర మంత్రి కేస్కర్ హామీ

బొంబాయి, జూన్ 19

చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం చేతనైనంతగా సహాయం చేయగలదని కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడు ఇక్కడ హామీ ఇచ్చారు.

భారత చలనచిత్ర నిర్మాతలసంఘం ఇక్కడ ఏర్పాటుచేసిన విందు సందర్భంలో డాక్టర్ కేస్కర్ పై విధంగా హామీఇచ్చారు.

ప్రజల శ్రేయస్సుదృష్ట్యా అత్యవసరమైతేనేతప్ప చిత్రపరిశ్రమలో స్వేచ్ఛను ప్రభుత్వం ఆరికట్టదనికూడా ఆయన హామీఇచ్చారు. చలనచిత్ర పరిశ్రమను కేంద్రప్రభుత్వం "సాంఘికపరిశ్రమ"గా గుర్తించినదని, ఈపరిశ్రమను అభివృద్ధి పరచటానికి కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహకరించగలదనీ ఆయన అన్నారు.

మన చలనచిత్రాలు భారతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం సెన్సార్ విధానం అమలుజరుపుతున్నదని ఆయన వివరించారు.

అమెరికాలో విదేశ విద్యార్థులు

భారతీయులది తృతీయ స్థానం

న్యూయార్క్, జూన్ 19

అమెరికాలో 1958-59 విద్యాసంవత్సరంలో చదువుకొంటున్న విదేశీ విద్యార్థులలో మొత్తం భారతీయులు 8198 మంది ఉన్నారని, హెచ్చుమందిని పంపిన దేశాలలో ఇండియాకు తృతీయ స్థానం వచ్చిందనీ ఇటీవలనే వెలువడిన అంతర్జాతీయ విద్యా సంస్థ నివేదికలో తెలియజేశారు.

గత సంవత్సరపు విద్యా వినిమయం గురించి ప్రకటింపబడిన ఈ నివేదికలో, 1958-59లో అమెరికాలో విద్యనభ్యసిస్తున్న విదేశీయులు 47,045 మంది అని నివేదించటంలో మరేదేశంలోనూ ఇంతమంది విదేశ విద్యార్థులు లేరని వెల్లడిచేశారు.

అమెరికా, తదితర దేశాలమధ్య ప్రభుత్వ, ప్రయివేటువ్యక్తుల వినిమయ కార్యక్రమాలను అంతర్జాతీయ విద్యా సంస్థ నిర్వహిస్తున్నది.

ప్రపంచంలోని 131 దేశాలు, ప్రాంతాలనుంచి ఈ విద్యార్థులు వచ్చారని ఆ నివేదికలో తెలిపారు. అంతకు ముందు విద్యా సంవత్సరంకంటే క్రిందటేడాది విదేశ విద్యార్థులసంఖ్య 9 శాతమూ, గత ఐదేళ్ళలోనూ 88 శాతమూ పెరిగింది.

భౌతిక, ప్రకృతిశాస్త్రాలు క్రిందటేడాది తృతీయస్థానం ఆక్రమించినవి. అంటే ఈ శాస్త్రాలను అభ్యసిస్తున్న విద్యార్థులసంఖ్యను మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోల్చుచూస్తే మూడవస్థానం ఆక్రమించినట్లు తెలిసింది. అంతకుపూర్వం ఈ శాస్త్రాలు ఒక్కొక్కప్పుడు సాంఘిక శాస్త్రం, మరొక్కప్పుడు వైద్యశాస్త్రం, వ్యాపార సర్వవాణిజ్య శాస్త్రాలకు వెనకపడుతూ నాల్గవ, అయిదవ స్థానాల్లో ఉండేవి. ఏమయినప్పటికి ఇండియనింగ్ విద్యార్థుల సంఖ్యమాత్రం ప్రథమస్థానంలోనే ఉన్నది. ఉత్తర విదేశ విద్యార్థుల సంఖ్యలో పశ్చిమం ఈ ఇండియనింగ్ విద్యనభ్యసిస్తున్నారు. ద్వితీయ స్థానం నారస్వతానికి దక్కింది. దీని నభ్యసిస్తున్న వారు 20 శాతం ఉన్నారు.

ఎక్కువమంది విద్యార్థులను పంపిన దేశాలు ఇవి:— కెనడా 6,482 మంది; ఫార్మోజా, హాంకాంగ్, మకావో 3,887; ఇండియా 8,198.

బొగ్గు గనుల్లో కార్మికులకు

ప్రావిడెంటు ఫండు

న్యూఢిల్లీ, జూన్ 17

బొగ్గు గనుల ప్రావిడెంటు ఫండులో సభ్యులుగా వున్న వారికి 1959-60 లో సాలుకి 8 3/4 శాతం వడ్డీ యివ్వాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర కార్మిక ఉపాధిసల్పనా మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. 1958-59 లో కూడా యిదే వడ్డీ రేటు యిచ్చారు. ఈ ప్రావిడెంటు ఫండులో సుమారు 54 లక్షల మంది బొగ్గు గనుల కార్మికులు సభ్యులుగా వున్నారు. 1959 మార్చి ఆఖరుకి యీ ఫండు ద్వారా మొత్తం రు. 16.64 కోట్లు నిలవ అయ్యారు.

సిరిల్క్ మిల్సు

కార్మికుని అరెస్టు

హైదరాబాద్, జూన్ 19

కాంట్రాక్టులికంగా పనిలో నుంచి తొలగించబడిన సిరిల్క్ ఫ్యాక్టరీ (సిర్పూర్) కార్మికుడు సి. పి. దేవయ్యను గత 16 వ తేదీన పోలీసులు అరెస్టు చేసారు.

గత 16 వ తేదీన శ్రీ జి. ఎం. శ్రీరామ సూరత్‌పై దౌర్జన్యం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ అరెస్టు జరిగినట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానం

మంత్రి పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ వివరణ

మద్రాసు, జూన్ 19

రాజకీయ ప్రయోజనాలకోసం కాంగ్రెస్ పార్టీగాని, ప్రభుత్వంగాని సహకార సేద్యాన్ని కోరటం లేదని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడు ఇక్కడ వివరించారు.

దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచటానికి వ్యవసాయదారుల శ్రేయస్సును కాంక్షించి కాంగ్రెస్ పార్టీ సహకార సేద్య విధానాన్ని హర్షిస్తున్నదని ఆయన అన్నారు.

ఖాళీకమతాలపై గరిష్ఠ పరిమితిని విధించటంవల్ల, ఐచ్ఛిక సహకార సేద్య విధానాన్ని అమలు జరపటంవల్లఉత్పత్తి హెచ్చుగలదనటంలో సందేహం లేదని ఆయన అన్నారు.

ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ఆయన పై విధంగా అన్నారు.

సహకార సేద్య విధానాన్ని క్రమక్రమంగా అమలు జరపాలనీ, వ్యవసాయ చాటలకు ఇబ్బంది కలుగకుండా చూడాలనీ ప్రభుత్వం వాంఛిస్తున్నట్టు కూడా ఆయన తెలియజేసారు.

సహకార సేవాసంఘాల నిర్వహణకోసం ప్రభుత్వం ఒక్కొక్క దానికి 90 లక్షల రూపాయలను మంజూరు చేయగలదని ఆయన వెల్లడించారు.

పై కప్పుతోనే గృహ నిర్మాణ ప్రారంభం

మాస్కో, జూన్ 20

పై కప్పుతోనే గృహ నిర్మాణాన్ని అరంభించే అభ్యర్థకరమైన పద్ధతి లెనిన్‌గ్రాడ్‌లో అవలంబింపబడుతున్నది. చాలా బలమైన ఫ్రేమ్ కాంక్రీటు సంభాలు పునాదిపైన నలబెట్టబడుతాయి. తర్వాత శక్తివంతమైన యంత్రాల సహాయంతో పై కప్పు ఆ స్తంభాలపైన అమర్చబడుతుంది. ఆపైన, ముందుగానే తయారుచేయబడిన గృహ భాగాలతో గదులు నిర్మింపబడుతాయి. ఈ విధంగా పై కప్పుతో ప్రారంభమయి తక్కిన గృహ నిర్మాణం జరుగుతుంది.

ఈ పద్ధతి వలన ఎనులు అతి తొందరగా కొనసాగడమే గాక, ఖర్చులుగూడా చాలా తగ్గుతాయి.

డెహ్రాడూన్ సైనిక కళాశాలలో ప్రవేశం

ఆర్గురు ఆంధ్రులు కూడా

న్యూఢిల్లీ, జూన్ 17

1959 జూలై 20వ తేదీ డెహ్రాడూన్ సైనిక కళాశాలలో వందెండవ పట్టభద్రుల కోర్సుకి 93 మందిని అర్హులుగా నిర్ణయించారు. రక్షణ మంత్రిత్వ శాఖ వారు పత్రికా ప్రకటన ప్రకారం యిందు యీ క్రింది వారున్నారు:

దామెర్ల వెంకటరమణారావు, మోడిక జగన్మోహనరావు, రాయుం రామకృష్ణరావు కమ్ముల కృష్ణమూర్తి, వేమూరి రామమూర్తి, అట్టూరి విశ్వేశ్వరరావు

దరఖాస్తుదారులను తుది సారిగా అక్కడుండే ఖాళీల సంఖ్య ననుసరించి, వాటికి కావలసిన విద్యా, సాంకేతిక యోగ్యతలున్న వారిని యెన్నుకుంటారు. వీరికి వైద్య పరీక్ష ఉంటుంది. ఇదేకాక అధికారులు నిర్ణయించిన నిబంధనల ప్రకారం అర్హులుగా ఉండాలి. ఎన్నికైన దరఖాస్తుదారులకు, కళాశాలలో చేరడానికి పూర్వం సేనా నివేశం వారు కొన్ని విషయాలు 1959, జూలై రెవ తేదికి, సైనిక కళాశాలలో ప్రవేశానికి సంబంధించిన ఆదేశాలు పంపుతారు.

ప్రత్యేక వ్యాసం:

రుచికి సాటిలేని మామిడి పండు

రంగులోగాని, సువాసనలోగాని, రుచిలోగాని భారతదేశపు మామిడి పండుకు సాటిలేదు. దానితో పోలిస్తే ఆపిల్ పళ్ళూ, పీచ్ పళ్ళూ మొదలైనవన్నీ తీసికట్టే.

మన దేశపు మామిడి పళ్ళలో శ్రేష్ఠమైన రకాలను కలకత్తాలో యీవల 13, 14 తేదీలలో జరిగిన రెండవ అఖిల భారత మామిడిపళ్ళ ప్రదర్శనంలో ప్రదర్శించారు.

ప్రకృతి ప్రసాదించిన పళ్ళ తోటల్లో మామిడి దే నస్సందేహంగా అగ్రస్థానం. రుచికి, సువాసనకి ప్రసిద్ధికెక్కడమేగాక దానికున్న పోషకత్వపు విలువ కూడా అపారం. "ఎ" విటమిన్లూ, "సి" విటమిన్లూ అందులో పుష్కలంగా వున్నాయి.

భారతదేశంలో బాదాపు 4 వేల పళ్ళనుంచి మామిడితోటలు వేయడముండ "భూపాలకాలు" దుచిలో అన్ని పళ్ళనూ తలదన్నినది మామిడి పండు" అని ప్రసిద్ధికెక్కింది.

భారతదేశంలో వాణిజ్య ఫలసాయంలో ప్రముఖమైనది మామిడి తోటల పెంపకం. మొత్తం దేశంలో పళ్ళ తోటల వైశాల్యంలో నూరింట 60 వంతుల భాగం, అంటే 14.6 లక్షల ఎకరాలలో యీ తోటలు వేశారు. కన్యాకుమారినుంచి హిమాలయాలవరకూ, పంజాబునుంచి అస్సాంవరకూ ప్రతిచోట యీ తోటలున్నాయి. హిమాలయా పర్వతప్రాంతాలలోనూ, తీరస్థ ప్రాంతాలలోనే యీ తోటల పెంపకం హెచ్చు. ఎక్కువ స్థిర్ణంలో (6.88 లక్షల ఎకరాలు) యీ తోటలున్న రాష్ట్రం, ఉత్తరప్రదేశ్. బిహార్, పశ్చిమ బెంగాలురాష్ట్రాలకు ద్వితీయ తృతీయస్థానాలు లభిస్తాయి. పంజాబు రాష్ట్రంలో బుర్రెగ్రామంలో యీ తోటల పెంపకం ఎక్కువ.

మక్కువైన మామిడి పళ్ళు

దేశంలో పెంచే అనేకరకాల మామిడి పళ్ళలో జనం ఎక్కువగా మక్కువచూపే రకాలవి: బొంబాయి తాలూకు అల్ఫాన్సో, పైరీ; గోవా తాలూకు ఫెరాండిన్, మానకురాడ్; ఉత్తర ప్రదేశ్ తాలూకు లాంగ్రా, దశేరీ, సఫేదా, ముదటి రకం సఫేదా, ఫజ్లీ, ఖాజీ, సమర్ బహిష్ట్, చౌసా, బుల్లా, ఫజ్లీ, దక్షిణ భారతదేశం తాలూకు

ను గత 16 వ తేదీన పోలీసులు అరెస్టు చేసారు.

గత 16 వ తేదీన శ్రీ జి. ఎం. శ్రీరామ సూరత్‌పై దౌర్జన్యం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ అరెస్టు జరిగినట్టు తెలుస్తున్నది.

హిమాయుద్దీన్, అలంపురం బాదిషా, బిషాన్ తాలూకు బొంబాయి, జర్దాలూ సెపియాలు.

మామిడి పళ్ళకు ఢిల్లీ పెద్ద వ్యాపార కేంద్రం. 150 మణుగుల బరువైన మామిడిపళ్ళతో, రోజూ సగటున 100 టక్కులు ఢిల్లీకి వస్తాయి. ఢిల్లీలోనే రోజుకు బాదాపు 2,000 మణుగుల బరువైన మామిడి పళ్ళు ఖర్చవుతాయి కాలంలో అయితే బాడకం 8 వేల మణుగులకు కూడా పోతుంది.

అనేక ఉపయోగాలు

మామిడి పండు ఉపయోగాలు అనేకం. పచ్చి కాయలతో పచ్చళ్ళూ, ఊరగాయలు పెడతారు, మురబ్బాలు తయారు చేస్తారు. మామిడి గుజ్జులో కార్బోహైడ్రేట్లూ, కొవ్వు పదార్థాలూ, ఖనిజ పదార్థాలూ పుష్కలంగా వున్నాయి. ఇందులో వున్నంత కొవ్వు పదార్థమూ, కాల్షియమూ విటమిన్, గోధుమ, మొక్కజొన్న, బార్లీలలో కూడా లేవు.

మామిడి పళ్ళ కాలం కొద్ది నెలలే. అందుకే, మామిడిపండు ముక్కలను అన్ని కాలాలలోనూ వాడుకునేందుకు వీలుగా డబ్బాలలో భద్రపరుస్తారు. మామిడిపండు రసం మంచి పుష్టినిచ్చే పానీయం. సువాసనలో, ఐస్‌క్రీమ్‌లో కూడా దీనిని ఉపయోగిస్తారు.

పళ్ళ నిలవ పద్ధతిలో అభివృద్ధి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రూ. 100 లక్షలు కేటాయించారు. ఈ పెద్దతరహా, 200 చిన్నతరహా ఉత్పత్తి కేంద్రాలను స్థాపించేందుకు అప్పులూ యిచ్చేందుకు పై మొత్తంలో రు. 65 లక్షలు ప్రత్యేకించారు.

సాలుసరి సగటు ఫలోత్పత్తులను 1955-56 లో 28 వేల టన్నులనుంచి 1960-61లో 50 వేల టన్నులకు పెంచాలని తలపెట్టారు.

ఈ దేశంలో పెంచే మేలిరకం మామిళ్లు మనకంతో గర్వకారణం. ఇంకా శ్రేష్ఠమైన రకాలను ఉత్పత్తి చేసేందుకు తోటల పెంపకందార్లు యిదివరకే యోచనతో కృషి సాగించారు. మామిడితోటలకు మంచి భవిష్యత్తు వుందనడంలో సందేహం లేదు అయితే ఆర్థిక ప్రాముఖ్యత లేని నాసిరకం పళ్ళ చెట్లతో మన తోటలను నింపడంకంటే, వీలుపైన మేలిరకం మామిళ్లనే పెంచడం అవసరం.

తిరువేంద్రం, జూన్ 18

త్రిచూర్, కేరళ జిల్లాలలో వరదలు వచ్చే 28 వ తేదీ నుంచి ప్రారంభం కాగలవని నేడిక్కడ ప్రకటించబడినది.

సంగీత రూపక రచనలో సిద్ధహస్తులు రోజర్స్-హామర్ స్టీన్

రిచర్డు రోజర్స్, రెండవ ఆస్కార్ హామర్‌స్టీన్ క్రొత్తగా రచించిన ఏ గేయమైనా, అమెరికన్ సంగీతరూపక రంగంలో ప్రధాన విషయంగా భావింపబడుతుంది. సి. వైలీ రచించిన ఒకనవల ఆధారంగా వీరుభయులు కలసి ఇటీవలే రచించిన "ఫ్లవర్ డ్రమ్ సాంగ్" ను విమర్శకులు, ప్రజలూ వేనోళ్ళ కొనియాడారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో చైనా నుంచి వచ్చి స్థిరపడిన ఒక కుటుంబంలో తరతరాలుగా వస్తున్న సనాతన, అధునాతన మార్గాల సంఘర్షణ మూలంగా పర్వడ్డ సమస్యలను గౌరవ ప్రదంగా నూ, ఘాటుగానూ, సున్నిత హాస్య ధోరణిలో ఎంతో ఆప్యాయంగా వీరు చిత్రించారు.

అమెరికన్ సంగీత నాటక రంగాల్లో గత 15 సంవత్సరాలలోనూ, నిర్దిష్టమైన దేదో అభివృద్ధి చెందుతున్న విషయం క్రొత్తకాదు. ఎగిరి గంతులు వేసే గోష్ఠి గాయకులు, ఇంటర్‌వల్‌కు ముందు పదో ఆపోహల వల్ల నాయికా నాయకులు వేరయి, చివర దృశ్యంలో తప్పక సరిగా కలుసుకొని పాటలుగా కాలక్షేపం చేయటం లాంటి కథ: అలరించాలని చూపింపబడిన పాటలు; ఆనవర్ పాత్రలు కలిగి నమ్మదగని సంఘటనలు; వ్యాధి పోషణకు దూరమైన పాతకాలపు సంగీత రూపకాలు ఇంచుమించు అంతమయిపోయినవి.

అమెరికన్ సంగీత రూపక విరణామానికి అనేకమంది కృషి చేసినవారు లేకపోలేదు. కాని, వేర్వేరుగా గానీ, లేదా సమష్టిగా గానీ, రోజర్స్, హామర్‌స్టీన్ లాంటి జ్ఞాపకాలు అరుదు.

1948 మార్చి 31 వ తేదీ న్యూయార్కులో జరిగిన "ఓక్లహామా" సంగీత రూపక ప్రదర్శన వీరిద్దరి సమష్టి కృషికి నాంది అనవచ్చును. బ్రాడ్వే చరిత్రలో ఓక్లహామాలాగా ఎక్కువకాలం ప్రదర్శింపబడిన రూపకం వేరే ఏదీలేదు అటు పిమ్మట ప్రదర్శింపబడి విజయవంతమయినరూపకాలలో "కారోసెల్", "సౌత్ పసిఫిక్", "ది కింగ్ అండ్ ఐ" తాజా ప్రదర్శనం. "ఫ్లవర్ డ్రంసాంగ్" మొదలైనవి కూడా కలవు.

"ఓక్లహామా" రోజర్స్, హామర్‌స్టీన్ తొలి సమిష్టి కృషి అయినా, ఇద్దరు ప్రజాపంథులు కలిసి చేసిన అద్భుత కార్యమని అడుగడుక్కూ కనిపిస్తుంది. ఈ పిట్టాలుల్లో ఒకరైన వాగ్గేయకారుడు ఆస్కార్ హామర్‌స్టీన్ తాత కూడా అదే పేరుతో రూపకకర్తగా ప్రసిద్ధి చెందాడు. అస్కార్ 1928 లో రచించిన "వైల్డ్ ఫ్లవర్" ప్రేక్షకుల మన్నన అందుకొంది ఆయనకు 80 వల్లయినా రాకపూర్వమే "రోజ్ మేరీ", "సన్నీ", "ది డెసర్ట్ సాంగ్" లాంటివి ఎంతో ప్రఖ్యాతి నార్జించినవి. 1927లో ఈయన జెరోమ్ కెరన్‌తో కలిసి రచించిన "షోబోట్" ఎంతో కీర్తి నార్జించింది. అమెరికన్ రంగస్థలంలో ఇది మైలురాయివంటిది. బ్రాడ్వే సంగీత రూపకాల్లో అంతవరకు జానపదాల సంగీత నాటక సమన్వయం "షోబోట్" లాగ ప్రతి గేయంలోనూ ప్రస్ఫుటంగా కనిపించింది. ఈ నాటకంలో మిసిసిపీ నదిని గురించి ఒక నిగ్రో బిల్ పిండి గేయం "ఓల్డ్ మాన్ రివర్" అనన్య ప్రచారం పొందింది.

ఈ అద్భుత సంగీత కావ్యం రచించిన వెంటనే వారు సంవత్సరాల్లో హామర్‌స్టీన్ ప్రతిభ గుర్తించి ఎల్టీ ఇలాఉండగా లిన రగ్స్ రంగస్థలశాలకం "గ్రీన్ గ్రోస్ ది లిలాక్స్" ను ఆధారంగా తీసుకుని సంగీతరూపకం రచించవలసిందిగా ఈయనను థియేటర్ గిల్డ్ కోరింది. దీనికి "ఓక్లహామా" అంతగా పేరుప్రతిష్ఠలు వచ్చినవి.

ఈసంఘటన కంపోజర్ రిచర్డు రోజర్స్ జీవితంలో ఒక ఉత్కృష్ట సమయంలో జరిగింది. మేధస్సు, సమయస్ఫూర్తిగల వాగ్గేయకారుడు లారెంజ్ హార్ట్‌తో రోజర్స్‌కలిసి పనిచేసే అనేక విజయాలు సాధించాడు. వీటిలో "ఎకనక్టికట్ యాంకీ", "ఆన్ యువర్ టోస్", "బామార్డ్ యాన్ ఏంజల్", "పాల్ జోయీ" లాంటివెన్నో ఉన్నవి. "ఓక్లహామా" రచించమని ఈయనకు కూడా అభ్యర్థన వచ్చినప్పటికి, అనారోగ్య కారణంగా దీనిని తిరస్కరించవలసివచ్చింది. ఈరచన తర్వాత అస్టేరోజులు తిరగకపూర్వమే ఈయన మరణించాడు.

హామర్‌స్టీన్‌లో గల ప్రజ్ఞా విశేషాలు, రోజర్స్‌లోని సంగీత స్వర ప్రజ్ఞాపాటవాలు సమష్టి విజయానికి ఎంతో తోడ్పడినవి. మీ కవితా ప్రపంచంలో విహరించినప్పటికీ, మానవ జీవితంలోని సమస్యలు, సంఘర్షణలు, పోకడలను మరువలేదు. "ది కింగ్ అండ్ ఐ" లో, ఆసియా వాతావరణం సృష్టిస్తూ, శృంగారం రసపోషకంగా చేసినప్పటికీ వ్యక్తి గౌరవం, స్వాతంత్ర్యంవంటి వాటి సమస్యలను స్పర్శించలేదు. జాతి విభేదం మూలంగా ఏర్పడ్డ అసూయ, అపోహలలో చిక్కుకుపోయిన విషాద మానవ జీవితాన్ని "సౌత్ పసిఫిక్"లో చిత్రించారు. దీనిలో దక్షిణ సాగర ద్వీప కన్నియను ప్రేమించిన లెఫ్టినెంట్, కారణంలేని జాతి [illegible] చూడు

"అనవ్యం, భయం నీకు బోధించాలి
ఏడాది కేడాదికి నీకు బోధించాలి
ప్రియమైన నీ చెవిలో బాతాతో
ఊదాలి
ఎంతో జాగ్రత్తగా నీకు బోధించాలి
కన్నూ, ముక్కూ, రంగు వేరైన
మానవుల చూస్తే భయపడమని
ఎంతో జాగ్రత్తగా
నీకు బోధించాలి."

సాధారణంగా పురాతన కృతులు, తన వర్గానికి చెందిన తత్వాలు మాత్రమే అలరించే మేరియన్ అండర్సన్ ఆసియా సందర్శించినప్పుడు ఈ గేయాన్ని ప్రేక్షకుల హృదయాలు ద్రవించేటట్టు పాడింది.

అమెరికన్ జానపద సంగీత రూపకాల లక్షణం అనదగిన సంగీత, నాటక కళా సమన్వయం రోజర్స్, హామర్‌స్టీన్ సంగీత రూపకాల్లో బాగా కానవస్తుంది. వీరిద్దరూ సమిష్టిగా రచించిన "ఫ్లవర్ డ్రమ్ సాంగ్" నవ్యత, కల్పనా గీతం కలిగి అది ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేస్తుందనటం నిర్వివాదాంశం.

—ఎస్. జె. హారి

విజయవాడ ఉపాధ్యాయుని నిరాహార దీక్ష

విజయవాడ, జూన్ 19

గత ఒకటవ తేదీనుంచి నిరాహార దీక్ష సాగిస్తున్న మిషన్ స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీ పెండుర్తి దేవమందిరం స్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుపబడుతున్నది

ప్రస్తుతం విజయవాడ ఆస్పత్రిలో ఉన్న ఆయనకు బలవంతంగా ముక్కుల లోనుంచి లోపలకు పాలను పోస్తున్నారు.

కేరళ ప్రభుత్వం దమననీతి విధానం

సోషలిస్టు నాయకుని విమర్శ

ఎర్నాకులం, జూన్ 19

ఆందోళనను అణచివేయటానికి కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి తీవ్ర సమస్యలను తెచ్చిపెట్టాయని భారత సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. మన్నశాలత్ నేడు ఇక్కడ విమర్శించారు.

ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వమైనా చిన్నతనంలో అధికారులైన కానిస్టేబుళ్లు, పోలీస్ ఇన్‌స్పెక్టర్లకు పెద్ద అధికారాలు దత్తం చేయదని, ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నా లెక్కచేయకుండా విచారణ జరపటానికి నిరాకరించటం తగదని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆందోళనకు మతవిభేదాలను అంటగట్టడం తగదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కంపెనీ చట్ట వ్యవహారాల్లో అవినీతి నివారణ

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పోలీసుశాఖ కృషి

న్యూఢిల్లీ, జూన్ 19

కంపెనీ లా విషయాలలో మోసము, అవినీతి తరహాలైన పద్ధతులు నివారించటానికి దేశీయాంగ మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ఢిల్లీలో ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పరుస్తున్నారు. వాటాదార్ల విషయంలో డబ్బు దుర్వినియోగం, మోసం, దగాలవంటివి జరిగితే యీ దళం విచారిస్తుంది. ఇంతేగాక కంపెనీ లా నిర్వహణాధికార వర్గం కూడా వివిధ ప్రదేశాలలో ఇందుకుగాను ప్రత్యేక నివారణ శాఖల్ని కలిగివుంది.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

లండన్, జూన్ 19

లండన్‌లోని దక్షిణ ఆఫ్రికా హైకమిషనర్ కార్యాలయం ముందు నేడిక్కడ సోషలిస్టు లేబర్ లీగ్ సభ్యులు ప్రదర్శనలు జరిపారు.

—:ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:—
సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ— సికింద్రాబాద్.



CLIPPER
DELUXE

టి.ఎమ్.ఆర్. నెం: 161970
పి ఆర్. నెం: 78151
14 క్యారెట్ కొత్త క్లిప్పర్ బంగారు పాళీ, బంగారు పూత పూయబడిన క్యాప్, క్లిప్పులు అమర్చబడిన ఈ సుందరమైన పెన్ను నమ్మశక్యం కానంత మృదువుగా వ్రాస్తుంది. చవక రకాలు కూడా దొరుకును. క్లిప్పర్ పెన్ను ఒకటి కొన్నట్లయితే మంచి పెన్ను కొన్నట్లే అవుతుంది.

THE CLIPPER PEN CO.,
204, Hornby Road,
BOMBAY-1

రాజధానివార్తలు

గవర్నర్ భీమసేన్ సచార్ నేడు సతీసమేతంగా ఉస్మాన్‌సాగర్ సందర్శించారు.

ఉత్తరప్రదేశ్ చేతివని వస్తువుల విక్రయశాలలో త్వరలోనే క్రీడావిభాగం ప్రారంభించబడుతుంది. పై విక్రయశాలలో ప్రస్తుతం నూలుగుడ్డలు, ఇత్తడి, కొయ్యవస్తువులు మాత్రం అమ్మబడుతున్నాయి.

మోండాబజార్‌లో రోడ్డు ప్రక్కన కూర్చుని "అవీ-ఇవీ" అమ్ముకొనే వ్యాపారస్తులకు పోలీస్‌శాఖ నోటీసు లిచ్చి, అక్కడనుంచి వెళ్ళిపోవలసిందిగా కోరినది. వీరి వర్తకంవల్ల రోడ్డు ట్రాఫిక్‌కు అవరోధం కలుగుతున్న కారణంగా, పై నోటీసులు జారీ చేయబడ్డాయి.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సహాయంతోనూ, ప్రజల విరాళాలతోనూ సికింద్రాబాద్ నగరంలో ఒక బహిరంగ రంగస్థలాన్నిగాని, లేక మామూలు థియేటర్‌నుగాని నిర్మించాలని ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం నిశ్చయించినది. సంఘం జోనల్ సెక్రటరీ శ్రీ వి. కృష్ణరాజు ఈవిషయాన్ని వెల్లడించారు.

హైదరాబాద్ ప్రెస్ కార్మికులసంఘం అధ్యర్యాన, త్వరలో ప్రెస్ కార్మికుల సమావేశం జరుగుతుంది. గత 17 వ తేదీన జరిగిననిర్ణయం సమావేశంలో పై నిర్ణయం గైకొనబడినది. ప్రెస్ కార్మికుల సమస్యలపై వచ్చే సమావేశంలో చర్చ జరుగుతుంది.

ముషీరాబాద్‌లో క్షయ వ్యాధిని గూర్చి ఒక చలనచిత్రం ప్రదర్శించబడినది. రెండువేలమందిప్రజలు చిత్రాన్ని చూసారు.

న్యూఢిల్లీ, జూన్ 19

భారతదేశం అంతటా 98 జిల్లాలలో 227 గ్రామీణ నీటి సరఫరా పథకాలు అమలు జరుగుతున్నాయి.

నక్షత్రఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

జూన్ 21 నుంచి జూన్ 27 వరకు

ధరలు:- వెండి, బంగారాలు 28 నుంచి తగ్గుముఖం నూలు, ప్రత్తి నిలకడగా ఉండవు నూనెలు, వేరుసెనగపప్పు 28 వరకు మంది. 27 తేది. ధాన్యాలు అవరాలు మార్పుండదు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీకు యీ వారం సర్వంగా నడుస్తుంది. వ్యవహార సందర్భాలలో సంప్రదింపులు జరుపుతారు. ఇతరుల బాధ్యతలు వహించవలసివస్తుంది. సంతాన శుభసంతోష కార్యాలు నెరవేరుతాయి మీ మాటకు విలువ పెరుగుతుంది. పెద్దలను గౌరవించడంకోసం విందులకు డబ్బు ఖర్చుచేస్తారు. డబ్బు ఇబ్బందులుండవు. వస్తువాహనాలు కొంటారు గొప్పవారిని కలుసుకుంటారు. కొంగ్రొత్తగా మీరు అశ్రద్ధచేసిన కార్యాన్ని తిరిగి ప్రారంభిస్తారు కుటుంబంలో స్వల్ప అభిప్రాయ భేదాలు తొలగుతాయి సూచనలున్నవి. వృత్తి వ్యాపారాలు వార మధ్యంనుంచి అభివృద్ధిగా ఉంటాయి. ఉద్యోగం మర్యాదగా సాగిపోతుంది. 21, 22 డబ్బునష్టం, అశాంతి, 23 నుంచి 26 కార్యజయం, ధనలాభం, అధికారుల సహాయం, గౌరవం, 27 త్రిప్పట, దురాశ, విపత్తు

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

ఈ వారంలో మీకు అనుకూలమైన మార్పులు వచ్చును. అందుకు కాలం కూడా కూడుతుంది. కాలానికి తగినట్లు మీరు నడుచుకునే స్వభావం అలవరచుకుంటారు. అధికారుల సహాయం చేస్తారు అవుల సహాయంకోసం ప్రయాణాలు చేస్తారు. పెద్దలతో నమ్రతగా ఉండండి కుటుంబంలో మీ అజాగ్రత్త వల్ల కలహాలు రావచ్చు. డబ్బు ఇబ్బందులుండవు. మీరు అనుకునే శుభ వార్తలు వస్తాయి. దానివల్ల జీవితంలో మార్పు రావచ్చు. వృత్తి వ్యాపారాలు తృప్తిగా ఉండును. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును 21 నుంచి 24 అనారోగ్యం, మనోభీతి, శత్రువుల వల్ల కష్టం, దండుగ ఖర్చులు, 25, 26, 27 కార్యజయం, శుభవార్తలు, విందులు, సంతోషం.

మిధునం

(మృగశిర 3,4ఆరుద్ర, పునర్వసు1,2,3

ఈ వారం మధ్య నుంచి కొంత శుభప్రదమైన అవకాశాలున్నవి. కొంతకాలంగా మీరు పడే చికాకులు తగ్గుముఖానికి వచ్చును. మీకు వ్యతిరేకంగా ఉన్న మనుష్యులే ఇప్పుడు సహాయం చేయడానికి సిద్ధపడతారు. ఆప్తులను కలుసుకుంటారు పిల్లల శుభ సంతోష కార్యాలు ఒక నిర్ణయానికి వచ్చును. మనోధైర్యం,ఉత్సాహం పెరుగుతుంది విద్యార్థుల ప్రయత్నాలు కలిసివస్తాయి స్త్రీలకు సంబంధించిన పనులకు మధ్యవర్తులు ఉపకారం చేస్తారు. డబ్బుఖర్చులు తగ్గుతాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కనపడుతుంది. ఉద్యోగంలో అనుకూల వార్తలు వింటారు 21,22 భావచింతన, శు వార్తలు, 23 నుం 26 ధన వ్యయం, అనుమానాలు, 27 ఉద్యోగవృద్ధి, కార్యజయం, ఉత్సాహం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు ఈ వారంలో కొన్ని ఆనందకరమైన సంఘటనలు రావడంవల్ల అశాంతి పెరుగుతుంది. ఎవరిజోలికి పోకుండా కాలం గడుపుకుంటున్నా అనవసరమైన నిందలు వస్తాయి. డబ్బువేతిలో నిలవదు. మీ ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. కుటుంబంలో చికాకులు పెరుగుతాయి. ఫలితం లేని శ్రమ పడతారు. స్థిరాస్తిగురించిన వివాదాలు రావచ్చు. వార ప్రారంభంలో కొంత మేలుగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉండును. ఉద్యోగం సరిగా నిర్వహించలేరు. 21 నుంచి 24 పెద్దలదర్శనం, శుభవార్తలు, ద్రవ్యలాభం. 25, 26,27అశాంతి,అనారోగ్యం, బంధునష్టం, వివాదాలు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీ ధైర్యం, పెద్దల తోడ్పాటు మీ పనులయందు సహాయ పడతాయి. సహచరులవల్ల ఇబ్బంది, నష్టం కలుగు అవకాశాలున్నాయి. వాటిని తప్పించుకుని బయటపడతారు. ఆదాయం పెరిగే సూచనలు లేవు. ఖర్చులు మామూలుకంటె పెరుగును. మీ కష్టాలు ఎన్ని ఉన్నా ఉపకార బుద్ధి మానుకోలేరు అధికారను కలుసుకుంటారు. సంతానవిద్యాభివృద్ధి ప్రయత్నాలకు అనుకూల వాతావరణం కలుగుతుంది. ప్రయాణాలు సాగవు. పనుల ఒత్తిడివల్ల భోజనాది సౌకర్యాలుండవు స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాల ఆలోచనలు చేస్తారు. విశ్వవర్గ బంధువులలో అనారోగ్యం చేస్తుంది వృత్తి వ్యాపారాలుశ్రమపడ్డగలదు. ఉద్యోగంలో అశాంతి కరమైన వాతావరణం ఏర్పడుతుంది. 21, 22 అనుమానం, కార్యములయందు నిస్పృహ, అడ్డంకులు, 23 నుంచి 26 విందులు, పెద్దల సహాయం, శుభవార్తలు, పుణ్య కార్యాలు, గౌరవం, 27 కలహాలు, అనారోగ్యం, ధన నష్టం.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1,2)

ఈ వారంలో మీకు ప్రతికూలం అనుకూలంగా ఉంది ప్రతి పనియందు ఉత్సాహం కల్గుతుంది. వారాంతమందు శుభకార్యాలోచనలు ఒక నిర్ణయానికి వస్తాయి. పది మందిలో గౌరవం పెరుగుతుంది. ఆదాయానికి లోటుండదు సంతానం వల్ల డబ్బు ఖర్చు అవుతుంది. బంధువుల వల్ల నిష్ఠూర్యాలు రాకుండా జాగ్రత్తపడండి విద్యకు సంబంధించి చిక్కులు, అనుమానాలు తొలగిపోవును. గొప్పవారి పరిచయం లభిస్తుంది. భార్య ఆరోగ్యం బాగుండక పోవచ్చు స్థిరాస్తి వ్యవహారాలకు కాలం అనుకూలంగా లేదు వృత్తి వ్యాపారాలు పెంపుదల చేస్తారు. ఉద్యోగం అభివృద్ధి కల్గుతుంది. 21 నుంచి 24 అనుమానాలు, దండుగ ప్రయాణాలు, డబ్బు ఖర్చు, బద్ధకం, 25, 26 27 కార్యజయం, ధనప్రాప్తి బంధుమిత్ర సమాగమం, సంఘగౌరవం

తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1, 2, 3)

మీకు దైనందిన వ్యవహారములకు లోటులేకపోయినా నిరుత్సాహం పెరుగుతుంది త్రిప్పటఎక్కువ. డబ్బు ఇబ్బందులవల్ల ఋణంచేయవలసివస్తుంది. మీ దృష్టిలో అందరు మంచివారుగా కనపడతారు కానివారు మీ వెనకాల గోతులుత్రవ్వేవిషయాన్ని గమనించరు బంధువులవద్దనుంచి అనుకూల వార్తలు వచ్చును అధికారులతో సంప్రదింపులు చేస్తారు. విద్యార్థుల ప్రయత్నాలకుఆటంకాలువస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు మందగతిని నడుచును. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి కోర్టు వ్యవహారాలు అనుకూలించును. వృత్తి వ్యాపారాలు మీ అంచనాప్రకారం కుదరవు ఉద్యోగంలో అశ్రద్ధ పెరుగుతుంది 21,22 శుభసందేశాలు, గొప్పవారిపరిచయం, ధనప్రాప్తి, 23 నుం 26 అనుమానాలు, నౌకర్లతో కలహాలు, డబ్బుఖర్చు. 27 కార్యసాధన ధైర్యం.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం మీకు అంత అనుకూలంగా ఉండదు. ప్రతి విషయంలోనూ మిమ్మల్ని మీరు నమ్మలేని స్థితిలో ఉంటారు అనుమానాలు పెరుగుతాయి కాలాడి పెరిగే అవకాశాలుండవు ఖర్చులకు ఇబ్బంది పడవలసివస్తుంది. ప్రస్తుతం దైవబలాన్ని వృద్ధిపరిచే విశ్వాసాన్ని అలవరచుకోండి. అంతరంగిక శత్రువులు మీ పురోభివృద్ధికి ఆటంకాలు కలుగచేసే ప్రయత్నాలు చేస్తారు. కుటుంబంలో అనారోగ్యాలు రావచ్చు. కోర్టు వ్యవహారాలకు పోవద్దు ఒకరితో సంబంధపెట్టుకోకుండా కాలం గడపండి. వృత్తి వ్యాపారాలలో యథామామూలుగా విద్యాలు వచ్చును. ఉద్యోగంలో నమ్మకముండదు. మార్పులు రాగల సూచనలున్నవి. 21, 22 బద్ధకం, డబ్బుఖర్చు, 23,24 మిత్రదర్శనం, శుభవార్తలు, 25, 26, 27 వివాదాలు, కార్యభంగం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీకు ప్రస్తుతం గ్రహబలం వ్యతిరేకంగా ఉన్నా మీ పూర్వ పుణ్యం వల్ల ఏ లోటూ రాదు. ఆకస్మాత్తుగా ప్రయాణాలు చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. దానివల్ల కొన్ని పనులు పూర్తి అవుతాయి. గౌరవం పెరుగుతుంది ఖర్చులకు ఋణం చేస్తారు. భార్య ఆరోగ్యం బాగుండదు. పిల్లలవల్ల సంతోషం కల్గుతుంది. దూరబంధువులు మీ వద్దకు వస్తారు. పుణ్య శుభ కార్యాలు నెరవేరుతవి. కష్టపడుతూ ఉన్న మిత్రునికి సహాయంచేస్తారు వస్తు వాహనాలుకొంటారు. వృత్తి వ్యాపారాలు మందగతిని నడుచుము. ఉద్యోగంలో శ్రమ ఎక్కువ. 21, 22 అధికారుల దర్శనం, ధనప్రాప్తి, 23, 24 త్రిప్పట, డబ్బుఖర్చు, కుటుంబ చికాకులు, 25, 26 శుభవార్తలు, నూతన ప్రయత్నాలు, 27 బంధు విరోధం, బద్ధకం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ట 1, 2)

ఈ వారంలో మీ అంచనా ప్రకారం పనులు సాగవు. మీ ప్రయత్నలోపం ఉండదు. పనిపూర్తి అయే సమయానికి ఎవరో ఒకరు అడ్డుపుల్ల వేస్తారు కుటుంబఖర్చులు పెరిగిపోతాయి స్త్రీలతో కలహాలు రాగల సూచనలున్నవి. ఆరోగ్యంతృప్తిగా ఉండదు. పట్టుదల కోసం వృథా ఖర్చులు చేస్తారు స్పెక్యులేషన్ వంటి తొందరపాటు పనులకు దిగకండి. భూ కామాదులకు చికాకులు కలుగును. ప్రయాణాలు సాగవు బోధన పనులు పరిగా అమరవు దూర బంధువులలో నష్టం కల్గు అవకాశాలున్నాయి. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడికి ఇబ్బంది కలుగును. ఉద్యోగంలో అశాంతి పెరుగుతుంది. 21, 22 లాభంలేని ఆలోచనలు, గాయాలు, 23, 24, పెద్దల దర్శనం, సంతోషం 25, 26 కుటుంబ చికాకులు, బద్ధకం, సందేహాలు 27 శుభవార్తలు, డబ్బు రాబడి.

కుంభం

(ధనిష్ట 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఈవారం గ్రహబలం బాగుంది. శ్రమపడకుండా పనులు నెరవేరుతాయి. దూరదేశంనుంచి శుభ వార్తలు వచ్చును. శత్రుజయం కల్గుతుంది. నూతన ఆలోచనలు చేస్తారు. బంధువుల సంతోష కార్యాలలో పాల్గొంటారు. దేవతా దర్శనం లభిస్తుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడును. సంతానంవల్ల సంతోషం కల్గుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలించును, అధికారులను కలుసుకుంటారు. స్పెక్యులేషన్ వంటి పనులు లాభించును. వాహనాలు, గృహాలు కొనడం, అమ్మడం లాభిస్తుంది వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కల్గుతుంది. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. 21 22 ఆప్తులదర్శనం,ధనలాభం 23,24 త్రిప్పట, డబ్బుఖర్చు కార్యాలు 25, 26 కార్యజయం, సంతోషం, 27 బద్ధకం, అనారోగ్యం.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీకు యీ వారంలో శ్రమ పెరుగుతుంది అనవసరపు ప్రయాణాలుచేస్తారు. అప్పుడికి మించిన ఖర్చులవుతాయి. అనవసర నిద్రలు సరాలానికి అమరక ఆరోగ్యం చెడవచ్చు. సంతానంతో అభిప్రాయ భేదాలు వచ్చును. పుణ్య శుభకార్యాలు నెరవేరును. పోటాలోఉన్న వ్యక్తులను కలుసుకుంటారు. ఇతరుల వ్యవహారాలలో మధ్యవర్తిత్వం చేసి గౌరవం సంపాదించుకుంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చేస్తారు. ఉద్యోగంలో లాభం కలుగుతుంది. 21 నుంచి 24 ధనలాభం, ఆప్తులతో సంప్రదింపులు, స్త్రీ సుఖం 25, 26 వృథా ఆలోచనలు, అజీర్ణం, డబ్బుఖర్చు, 27 కార్యజయం, మనోధైర్యం.

ప్రాంతీయ భాషలలో విజ్ఞాన సర్వస్వాలు

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

హైదరాబాద్, జూన్ 19

ప్రాంతీయ భాషలలో విజ్ఞాన సర్వస్వాలు రూపొందించటానికిగాను ఆర్థికసహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినది.

ఇంతవరకు హిందీభాషలో విజ్ఞాన సర్వస్వం రూపొందించటానికిమాత్రమే కేంద్ర ప్రభుత్వం వ్యయాన్ని మొత్తం భరిస్తున్నది

తెలుగులో విజ్ఞాన సర్వస్వం రూపొందించటానికిగాను తెలుగుభాషా సమితికి మొదట్లో రు. 10 వేల రూపాయల గ్రాంటును మంజూరు చేసినది.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు చాలా స్వల్పమని పార్లమెంట్ సభ్యుడు, తెలుగుభాషా సమితి కార్యదర్శి అయిన శ్రీ ఎం. సత్యనారాయణగారు విమర్శించారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
శనివారం 20.6.59

నువ్వులియ్యం	75-0-0	75-0-0
,, పాత	75-0-0	84-0-0
దొడ్డు బియ్యం	56-8-0	59-0-0
బియ్యం అక్కుళ్లు	62-0-0	64-0-0
19 నెం. బియ్యం	61-12-0	62-0-0
గొట్టి బియ్యము	58-0-0	60-0-0
తెల్ల జొన్నలు	42-12-0	45-0-0
చట్టి ,,	86-0-0	87-0-0
పసుపు	85-0-0	89-0-0
కందులు	64-0-0	68-0-0
ఎర్ర కందులు చిన్న	55-0-0	56-0-0
పెసలు	55-0-0	68-0-0
మినుములు	55-0-0	58-0-0
శనగలు	45-0-0	46-0-0
ఉలవలు	40-0-0	41-0-0
తెల్లము	61-0-0	64-0-0
మిర్చి దొడ్డు	238-0-0	250-0-0
చింతపండు	120-0-0	160-0-0
ఉల్లిగడ్డ	14-0-0	19-0-0
గోధుమలు	75-0-0	82-0-0
కుసుమలు	58-0-0	60-0-0
నువ్వులు	100-0-0	105-0-0
ఇలాతిపలుకుచిన్న	70-0-0	70-4-0
,, పెద్ద	102-0-0	105-0-0
ఆముదాలు	68-0-0	65-0-0
పత్తిగింజలు	39-8-0	40-8-0
నూనె (12 సేర్లు)	19-0-0	—
కందిపప్పు పెద్ద	89-0-0	92-0-0
కందిపప్పు చిన్న	83-0-0	84-0-0
మినపపప్పు	75-0-0	76-0-0
పెసరపప్పు	85-0-0	88-0-0
శనగపప్పు	56-0-0	57-0-0
సిరశనగపప్పు	66-0-0	75-0-0
లంకపప్పు	65-0-0	...
ధనియాలు	150-0-0	159-12-0
యిలాతికాయ	70-0-0	71-0-0

వెండి, బంగారం ధరలు

దెబ్బడ భూమయ్య నారాయణ
వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్

తేజాపు బంగారం	119-00
కిసాన్ మార్కు బిల్లలు	119-25
వెండి తు 1000	194-00
వెండి తు 1	1-97
పవరన్	77-50

చల్లనికొండ ప్రాంతాలలో పిల్లల వేసవి విశ్రాంతి

కేంద్రీ సాంఘిక సంక్షేమ సంస్థ పథకం ద్వారా సహాయం

న్యూఢిల్లీ జూన్ 5

అల్పాదాయం గల తల్లిదండ్రులకు పిల్లలు సుమారు 1200 మంది మే 1 వ తేదీ నుండి జూలై 31 వ తేదీ వరకు కుతుబ్‌మీనార్, ఉదకమండలం, మోటు జూ, సిమ్లా, ముస్సోరీ ఫూరి, నైనీతాల్, అల్మోరా, డెహ్రాడూన్‌లలో డబ్బు ఖర్చు లేకుండా, సెలవు రోజులిచ్చి హాయిగా గడుపుతున్నారు. భారత శిశు సంరక్షణ సంఘం వారు వీరికి సంబంధించిన రాష్ట్ర కౌన్సిళ్లు చేరి పిల్లల కోసం సెలవు విడుదుల్ని యేర్పాటు చేయాలని పరిశోధనలు చేస్తున్నారు. దీనిని కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ప్రారంభించి, ఆర్థిక సహాయం చేస్తోంది. పై 1200 మంది పిల్లలూ ఈ పరిశోధనలో పాత్ర వహించడం వల్లనే యీ సౌఖ్యం కలిగింది.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థయీ విడుదులకు కావాల్సిన అవసరాల కన్నిటికీ కావాల్సినంత గ్రాంట్లు యిచ్చారు పిల్లలేవిధంగాను ఆర్థికంగా యీకార్యక్రమానికి సహాయం చేయకక్కరలేదు ఈ విడుదుల్లో చేరేందుకు పూర్వం పిల్లల్ని వైద్య పరీక్షకు పంపుతారు చేసిన తరువాత వారికి కావలసిన అన్నపానాది వసతులు, కిసోదాలు మొదలయిన సదుపాయాలు అన్నీ కూడా ఉచితంగా చేస్తారు.

సంవత్సరానికి రు. 2,400 ఆదాయం పుండే కుటుంబాలలోని పిల్లల ఆరోగ్య పరిస్థితులలోనే తేడాలుగా సెలవురోజులు గడపాలనీ, అలా కాకుండా సంఘజీవనం యెలా గడపాలనే విషయాన్ని పిల్లలకు తెలియజేయాలనీ కేంద్రసాంఘిక సంక్షేమ సంస్థవారు పైపథకాన్ని ప్రారంభించారు ఈ సెలవు విడుదులను 1959 వేసవిలో పరిశోధనార్థం స్థాపించారు పూర్ణానుభవాన్ని సంపాదించినతరువాత యీ పథకాన్ని స్థిరంగా యేర్పాటు చేస్తారని అనుకుంటున్నారు.

ఈయేడు వేసవికాలంలో నడుపబడిన ప్రతిసెలవు విడిదిలోను సుమారు 50 మంది పిల్లలుగల రెండుమూడుఇట్లకు సౌకర్యాలు కలుగజేస్తారు. ఒక్కొక్క ఇట్టుకు ఒకరో, ఇద్దరో టీచరు తోడుగుంటారు. ఒక్కొక్కఇట్టు సుమారు 10 నుండి 21 రోజులవరకూ యిలా సెలవు విడుదులో ఉండవచ్చును.

మీరు సదారోగ్యులుగా ఉండాలంటే ఆహారంలో బలం, రుచి ఉండాలి...
ఇక్కడ మీకు ఇంట్లో ఉన్నట్లే అనిపిస్తుంది...
సౌకర్యవంతంగా ఫ్రిజ్‌చరు ఉంది, ధారాళంగా గాలి వచ్చే గదులకంటే కావలసినదేమి? ఇవన్నీ కూడా మా ప్రత్యేకతలు

సైదియా హోటల్

వాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్,
ఫోన్: హోటల్: 84250 లాడ్జ్: 84868
(A C.A) ఆఫీసులకు, వ్యాపార కేంద్రాలకు చేరువ

కొద్ది సీట్లే వున్నవి! త్వరపడుడు!!
మాకు రైల్వేవారు T. 469/11/35/36/59 నెంబరు క్యారేజి ఇచ్చినారు
65 రోజులు — 7,500 మైళ్లు — 45 క్షేత్రములు
బదరీ, కాశీ, కాశ్మీరు, పంచద్వారకలు, అజ్మీరు (పుష్కరం)
ఉదయపూర్‌లతో 6 వ

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

12-7-59న మృదాసుసుండి బయలుదేరును
గత నెల మా స్పెషల్‌లో వెళ్ళిన యాత్రికులు చక్కని వసతులతో యాత్ర చేయుచున్నారు. మరల కొందరు మిత్రుల, భక్తుల కోర్కెపై విశిష్టాద్వైత ప్రచార సంఘం వారి "అష్టాదశక్షేత్ర" ప్రతిష్ఠా మహోత్సవమునకు మా స్పెషల్ క్యారేజీలు
1 వ తరగతి రైలుఛార్జీ రు. 570- 3 వ తరగతి రైలుఛార్జీ రు. 200-
బదరీ, కాశ్మీరులకు బస్సుఛార్జీ రు. 100- భోజనమునకు రు. 85-
ద్వారకలు, అజ్మీరు (పుష్కరం), ఉదయపూర్‌లకు రు. 20-
వివరములకు: శ్రీ పార్థసారథి ట్రావెల్ సర్వీస్
49, తూర్పు కోనేరువీధి, మద్రాసు-5
బ్రాంచి: జి. శంకరం, పులిపాటివారి వీధి, విజయవాడ,
ఫోన్: 506, తంతి: "GOODPRINT"
సంప్రతింపులకు:
కరాలపాటి రాధాకృష్ణయ్య, 229, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు-1
SWASTIK

5 వ దిగ్విజయ సంయుక్తవారం
సూపర్ పిక్చర్స్ వారి
ఖైదీ నెం. 911
జమరుద్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
అటల సమయాలు: 3-30, 6-30, 9-30
[TRUPIX] —మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్—

విజయవంతమైన 1 వ వారం!
జనతా చిత్ర వారి
కాలీ టోపీ లాల్ రుమాల్
షకీలా, చంద్రశేఖర్, కుమ్‌కుమ్, ఆగా, కె.ఎన్. సింగ్
అశోక్-హైదరాబాద్
అటల సమయాలు: 8-30, 6-30, 9-30
(Trupix) —విజయ రిలీజ్—

4 వ సంయుక్త వారం!

దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ త్వరలో రామా వరంగల్
(Trupix) అటల సమయాలు: 1-15, 5-30, 10-00

నేడే చూడండి! నేడే చూడండి!!
సుభాష్ పిక్చర్స్ వారి
బేదర్ద్ జమానా క్యాజానె

అశోక్‌కుమార్, నిరూపరాయ్, ప్రాణ్, జీవన్, సుదేశ్, హెలెన్, షేక్
దర్శకత్వం బాబూభాయ్‌మిస్త్రీ సంగీతం కల్యాణ్‌జీ వీర్‌జీ పాటలు భరత్ వ్యాస్
ప్రభాత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 8-30, 6-30, 9-30
(Trupix) శ్రీ సనీ కార్పొరేషన్ రిలీజ్—

విజయవంతమైన 12 వ సంయుక్తవారం!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి



ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, రాజ, హేమలత
సి.యస్. ఆర్, గుమ్మడి, రేలంగి,
పెకేటి, ఆర్. నాగేశ్వరరావు
రీమూల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
రాజరాజేశ్వరి
వరంగల్
అటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Nima) —నవయుగ విడుదల—

ప్రకటన

ఆంధ్రా మెడికల్ కాలేజీ - విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఆంధ్రా మెడికల్ కాలేజీలోను, గుంటూరులోని గుంటూరు మెడికల్ కాలేజీలోనూ 1959 జూలై 1వ తేదీ నుంచి శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సు నడుపబడును ఎస్.ఎస్.ఎల్.సి., లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండి 1-7-1959 తేదీనాటికి 16 మరియు 25 సం. ల మధ్య వయస్సుగల అభ్యర్థులు సదరు కోర్సుకు దరఖాస్తులు పంపుకొనుటకు అర్హులై వున్నారు. అభ్యర్థులు సెలెక్షన్ కాలేజి ప్రిన్సిపాలుకు 75 న. పై. మనిఆర్డరు లేక అసిస్టెంటు ఆఫీసులో నగదు చెల్లించి గాని పూర్తి వివరములతో కూడిన ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములు పొందవచ్చును మరియాద్దారు కూపనులో అభ్యర్థుల పూర్తి అడ్రసు బ్లాక్ లెటర్సులో వ్రాయవలెను. అక్కడ "శానిటరీ యినస్పెక్టర్ల కోర్సు కొరకు" అనే మాటలు కూడా వ్రాయవలయును. అభ్యర్థి పేరు, అడ్రసు స్పష్టంగా వ్రాయబడకుండా మరియాద్దారు త్రిప్పి పంపబడును. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ వ్రాయించేయుటకు యితర ఏ అంశములో అడుగవలసిన అవసరము లేదు మరియాద్దారు ఈ కార్యాలయానికి 30-6-59 తేదీన మధ్యాహ్నము రెండుగంటల లోపుగా చేరవలెను పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారములు చేరుటకు ఆఖరు తేది 4-7-1959.

విశాఖపట్నం సం. ప్రిన్సిపాల్
14-6-1959 ఆంధ్రా మెడికల్ కాలేజి

ప్రకటన

సెకండరీ గ్రేడ్ హైయ్యరు ఎలిమెంటరీ గ్రేడు శిక్షణ పొందుటకు గల అర్హతలు గల అభ్యర్థులు జూన్ 24 వ తేదీన గాని ఆ లోపుగా గాని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కార్యాలయము, హైదరాబాదునకు దరఖాస్తులు పంపవలెను.

అర్హతలు: 1 సెకండరీ గ్రేడు శిక్షణకు మెట్రిక్యులేషను ఉత్తీర్ణత. 2 హైయ్యర్ ఎలిమెంటరీ శిక్షణకు 8 వ తరగతి లేక 8 వ ఫారములో ఉత్తీర్ణులై ఉండవలెను నూతనంగా పరీక్షలు ప్యాసైవుండిన అభ్యర్థులే ఈ కోర్సుకు తీసుకోబడుదురు.

ప్రతి శిక్షణ కాలపరిమితి 22 మాసములు. అభ్యర్థులు జూన్ 27 వ తేదీన ఉ. 11 గంటలకు పై కార్యాలయమునకు ఇంటర్వ్యూకై రావలెను. సెకండరీ గ్రేడు శిక్షణకు సెలెక్టు కాబడినఅభ్యర్థులకు రూ. 35-00, హైయ్యరు ఎలిమెంటరీ గ్రేడు శిక్షణకు సెలెక్

అవినీతి నివారణ

(1వ పేజీ తరువాయి)

యెవరైనా లంచం పుచ్చుకు లేదా దాన్ని కోర్టుల్లో విచారించదగ్గ నేరంగా పరిగణిస్తారు. లంచం ఇచ్చినటువంటి వారు పుచ్చుకున్న వారిమీద సాక్ష్యం ఇస్తే లంచం యిచ్చినటువంటి వారికి సదరు ప్రాసిక్యూషన్ ద్వారా యేవిధమైన నష్టమూ కలగకుండా వుండేటుకు న్యాయ శాస్త్ర నిబంధనలు సవరించడమైంది.

ప్రభుత్వ కార్పొరేషన్ల జీతగాళ్ళు

ప్రభుత్వోద్యోగి అన్నది 1953 వ సంవత్సరం క్రిమినల్ లా సవరణ చట్టం ప్రకారం యిప్పుడు కార్పొరేషన్లలోనూ, కేంద్ర నిర్వాహక యాజమాన్యంలో వుండే యితర స్వతంత్ర సంస్థల్లోనూ వున్న జీతగాళ్ళకు కూడా వర్తిస్తుంది. అఖిలభారత వుద్యోగ శాఖలకిగానిలేదా మొదటి తరగతి ప్రభుత్వోద్యోగ శాఖకిగాని చెందిరిటైరు అయిన యేవుద్యోగీ కూడా ప్రభుత్వానుమతి లేనిదే రిటైరయిన రెండు సంవత్సరాలలోగా యే వాణిజ్య సంస్థలోగాని పని చేయడానికి వీలులేదు.

అవినీతి నివారణ చట్టం నిబంధనలప్రకారం అవినీతి,అక్రమప్రవర్తనజరిగినట్లు రుజువైన కేసుల్లో కనీసం ఒక సంవత్సరపు శిక్ష అయినా తప్పని సరిగా విధించటం కద్దు. కానైతే బలవత్తరమైన కారణాలుంటే అని లిఖితంగా నమోదు చేసి అరిశ్యా తక్కువ నిర్బంధ శిక్ష వేసే అవకాశం వుంది. జుల్మానా విషయంలో అక్రమంగా సేరస్థుడు సంపాదించిన దానికి తగు ప్రమాణంలో జరిమానా వేస్తారు.

ప్రభుత్వోద్యోగి ఏదైనా స్థిరాస్తి విషయంలో వెయ్యి రూపాయలకు మించిన వ్యవహారం జరిపినట్లయితే, అది సబావుగా కానీయండి, మరేవిధంగా కానీయండి ఆ విషయం ప్రభుత్వానికి తెలియపరచాలి. అంతేకాక, ప్రభుత్వోద్యోగులు వెయ్యి రూపాయలకు మించిన స్థిరాస్తి గనుక సక్రమమైన, పద్ధతులద్వారాగాక కొన్నా, లేదా విక్రయించినా ఆ విషయంలో ముందుగానే ప్రభుత్వానుమతి పొందాలి.

సర్వీసు రూల్సు సవరణ

రిటైరయిన ప్రభుత్వోద్యోగుల విషయంలో కూడా, వారు సర్వీసులో వుండగా యేదైనా నేరం చేస్తే ఆనేరానికిగాను వారిమీద శిక్షణచర్య తీసుకునేందుకు వీలుగా సర్వీసు రూల్సు సవరించారు. కానైతే సదరు నేరం జరిగిన నాలుగు సంవత్సరాల లోగానే యిట్టి చర్య సంభవం. మరొక నిర్ణయంకూడా జరిగింది. ఇండియా ప్రభుత్వంలో పనిచేసే మొదటి తరగతి వుద్యోగుల కుమారులుగాని, కుమార్తెలుగాని వారిమీద ఆధారపడి వున్నవారుగాని ఆయా వుద్యోగులకి అధికారరీత్యా సంబంధంవుండే ప్రయివేటు కంపెనీలలోగానీ లేదాఇండియా ప్రభుత్వంతో అధికార సంబంధంవున్న ముఖ్యమైన కంపెనీలలోగానీ, ఏదైనా వుద్యోగం సంపాదించదలిస్తే యీ విషయం సదరు మొదటితరగతి వుద్యోగులు ప్రభుత్వానికి తెలియపరచాలి. ఈ విషయంలో ప్రభుత్వానుమతి పొందాలి.

సిర్పూర్ మిల్స్‌లో రేయాన్ నూలు ధరలు

టారిఫ్‌కమిషన్ సిఫార్సులకు కేంద్రప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 17

సిర్పూర్ మిల్లులో ఉత్పత్తిఅయిన విస్కోస్ రేయాన్ నూలుధరలకుసంబంధించి భారతప్రభుత్వం టారిఫ్‌కమిషన్ సిఫార్సులను ఆమోదించినది.

నేడుఇక్కడ ఒకఅధికార పత్రికా ప్రకటనలో ఈవిషయం వెల్లడించబడినది.

ఎస్ స్టోట్ రేయాన్ ఉత్పత్తి వ్యయాన్ని పరిశీలించి, ధరలను నిర్ణయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం టారిఫ్ కమిషన్‌ను ఆదేశించినది.

పురాతత్వ శాఖలో గుమాస్తాకు భైటు

న్యూఢిల్లీ, జూన్ 19

భోపాల్ పురావస్తు తత్వశాఖలో పనిచేసే ఒక గుమాస్తాకు 8 సంవత్సరాల కఠిన నరకము, 5000 రూపాయల జరిమానా విధించారు. సంయుక్త విచారణ సందర్భంలో సుమారుగా 4,444.6-0 వరకూ ప్రభుత్వపు సొమ్ము దుర్వినియోగం చేసి, దుర్జనులైన వ్యక్తులకు అమ్మి, దొంగిలించి అవినీతికి పాల్పడినట్లు రుజువైనందున ఆయనకు పైవిధంగా శిక్ష విధించారు.

దేశీయులు కాని వ్యక్తులకు ప్రత్యేక పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు యీ కేసులో తీసి ప్రాసిక్యూషన్ జరిపారు.

Printed and Published by Sri mati Sita Yudhvir at Vir Milap Press, Mukaramjahi Road, Hyderabad, Editor K. Sri Subrahmanyam.

జర్మనీ సమస్యపై పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనలు

అంగీకార యోగ్యం కావని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, జూన్ 19

జర్మనీ సమస్యపై పశ్చిమ రాజ్యాలు చేసిన సరికొత్త ప్రతిపాదనలు ఆధార రహితమైనవనీ, అనంగీకార యోగ్యమైనవనీ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు ఇక్కడ అన్నారు.

తూర్పు జర్మనీతో రష్యా విడిగా శాంతి సంధిని చేసుకొన్న పక్షంలో బెర్లిన్ నగరానికి రవాణా సౌకర్యాలు ఉండగలవని పశ్చిమ రాజ్యాలు భావించటం పట్టి భ్రమ కాగలదని ఆయన అన్నారు.

తెనీవాలో ప్రస్తుతం జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశం విఫలమైన పక్షంలో శిఖరాగ్ర సమావేశం మరింత అత్యవసరం కాగలదని సోవియట్ వార్తాసంస్థ ప్రకటించినది.

అవసరమైతే ఎన్నిసార్లయినాపశ్చిమ రాజ్యాల అధిపతులతో సమావేశమవటానికి సంతోషంగా అంగీకరిస్తానని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు.

తెనీవాలో విదేశాంగమంత్రులు రహస్య చర్చలను ప్రారంభించటానికి కొంతముందుగా టాస్ వార్తను ప్రకటించినది.

బెర్లిన్ ఆక్రమణకు స్వస్తి చెప్పే నిమిత్తం రష్యా పెట్టిన గడువు తుది హెచ్చరిక వంటిదికాదని క్రుశ్చేవ్ అన్నారు. తెనీవా సమావేశంలో జర్మనీ సమస్యపై రష్యా ఒక పథకాన్ని ప్రతిపాదించినది. తూర్పుజర్మనీ, పశ్చిమజర్మనీ ప్రతినిధులతో ఒక కమిటీ నియామకం జరగాలని పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రులు ప్రతిపాదించారు. అలా చేయటంవల్ల పశ్చిమ రాజ్యాలవారు రెండు జర్మన్ ప్రభుత్వాలను గడను గుర్తించినట్లయినది. కమిటీలో పశ్చిమ జర్మనీకి 25 స్థానాలుంటే తూర్పు జర్మనీకి పదేస్థానాలు ఉండాలని పశ్చిమ రాజ్యాల వారు కోరుతున్నారు. అంటే తూర్పు జర్మనీని పశ్చిమ జర్మనీ కంటె చులకన చేస్తున్నారు. అటువంటి ధోరణి ఆధార రహితమైనది. దూర్పు జర్మనీతో రష్యా విడిగా శాంతి సంధి చేసుకొన్నప్పటికీ బెర్లిన్ నగరానికి రాకపోకల సౌకర్యాలు ఉండగలవని పశ్చిమ వర్గాల వారు భావిస్తున్నారు. అది వట్టి భ్రమతప్ప అన్యథా కాదు అని ఆయన అన్నారు.

విద్యాశాఖ కార్యదర్శుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 20

వివిధ రాష్ట్రాల విద్యాశాఖల కార్యదర్శుల సంయుక్త సమావేశం జూన్ 29, 30 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది. తృతీయ ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వవలసిన విద్యా ప్రణాళికల గురించి, లక్ష్యాల గురించి ఈ సమావేశం చర్చ జరుపుతుంది.

భీమారం గ్రామ పంచాయతీ ఎన్నికలు

వరంగల్, జూన్ 19

వరంగల్‌కు దరిదాపుల్లో వున్న భీమారం గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ జరిగిన నాలుగు సీట్లలో మూడు సీట్లను కాంగ్రెసు గెల్చుకొన్నది. మిగతా సీటు పి.యస్.పి. అభ్యర్థికి దక్కినది. మరి నాలుగు సీట్లను పోటీ లేకుండా (కాంగ్రెసు అభ్యర్థుల నామినేషన్లను సాంకేతిక కారణాలవల్ల తొట్టివేశారు.) పి.యస్.పి. దక్కించుకొన్నది. భీమారమూ, పరిసర గ్రామాలూ పి.యస్.పి. వారికి కంచుకోటలా దాదాపు 10 సంవత్సరాలుగా ఉంటున్నవి. కాంగ్రెసుతో సహా మరో పార్టీ వారని ఈప్రాంతాల్లో సభ కూడా పెట్టలేకపోయేవి. ఒకవేళ సభ జరిగినా 5 లేక 10 మంది తప్ప ఎవ్వరూ రారు. పంచాయతీ ఎన్నిక సందర్భంలో రాష్ట్ర మంత్రి శ్రీ భగవంతరావు ఉపన్యసించిన సభకు చుట్టుప్రక్కల గ్రామాల వారు దాదాపు 2000 మంది వచ్చారు. భీమారం ప్రజలు 50మంది కూడా రాలేదు.

ఇటువంటి పరిస్థితిలో మొదటిసారి రంగంలోదిగి కాంగ్రెసుకు విజయం సాధించడం ఇక్కడ ప్రముఖంగా భావించబడుచున్నది.

శ్రీయుతులు బి. రంగనాయకులూ, ఆర్కెలి బుచ్చయ్య దంపతులూ, డా. టి. యస్. మూర్తి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషి చేసిన ఫలితంగా ఈ మూడుసీట్లు లభించినవని తెలుస్తున్నది. —స్వ వి

బొంబాయి, జూన్ 19

భారతవాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. రుయా ఈనెల 21 వ తేదీన ఇక్కడనుంచి కైరో వెడతారు.

మేయర్ల సమావేశం ప్రారంభం

ఉదకమండలం, జూన్ 19

ప్రజా సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న పథకాల దృష్ట్యా, దేశంలోని సాధన సంపత్తిని అభివృద్ధి పరచటంలో మునిసిపల్ కార్పొరేటర్లు ప్రముఖ పాత్ర వహించాలని మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ నేడు ఇక్కడ ఉద్బోధించారు.

అరన్‌మోర్ భవనంలో మేయర్ల సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన పై విధంగా ఉద్బోధించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దారిద్ర్యం, వ్యాధులు, నిరుద్యోగం సమస్యలను పరిష్కరించటానికిగాను ఇటు పట్టణ ప్రాంతాలకు, అటు పల్లె ప్రాంతాలకు ఒకే విధంగా, న్యాయంగా సాధన సంపత్తిని వినియోగించటం అవసరమని ఆయన అన్నారు.

నగరానికి సినీతార మాలాసిన్హా రాక

రిట్జ్ హోటల్‌లో విందు

హైదరాబాదు, జూన్ 20

సుబోధ్ ముఖర్జీ వారి హిందీ చిత్రం "లవ్ మ్యారేజ్" విడుదల సందర్భంగా హైదరాబాద్ నగరానికి విచ్చేసిన దర్శకుడు సుబోధ్ ముఖర్జీ, సినీనటి మాలా సిన్హా గౌరవార్థం మే 19 వ తేదీన సాయంత్రం 6-00 గంటలకు రిట్జ్ హోటల్‌లో, చిత్రం డిస్ట్రిబ్యూటర్లు, ప్రసాద్ పిక్చర్స్ వారు విందు చేశారు. విందుకి, జంటనగరాలలోవున్న థియేటరు యజమాన్లు, డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ అధినేతలు, పత్రికా ప్రతినిధులు, పురప్రముఖులుహాజరయ్యారు. నవయుగ ఫిల్మ్స్ మేనేజర్ శ్రీ నయాల్ తొలి పలుకు అయిన తర్వాత దర్శకుడు సుబోధ్ ముఖర్జీ, నటి మాలాసిన్హా తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసాద్ పిక్చర్స్ మేనేజరు శ్రీ సుబ్బారావు అతిథులకు పిరిడ్డరినీ పరిచయం చేశారు. విందయిన తర్వాత పత్రికల వారితో ఇష్టాగోష్ఠి జరిగింది.

బాలికట్, జూన్ 19

అన్నామలై పోలీస్ సంఘటనలపై విచారణ జరగాలని, కమ్యూనిస్టు ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని శాలికట్ న్యాయవాదుల సంఘం నేడు ఇక్కడ అత్యవసర సమావేశంలో తీర్మానించినది.

పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా బయటపడిన బొగ్గు పొరలు

న్యూఢిల్లీ, జూన్ 18

పశ్చిమ బెంగాల్‌లోని బంకురా జిల్లాలో 13 చదరపు మైళ్ళకు పైగా విశాలమైన భూమిలో బొగ్గు నిక్షేపమై వున్నట్లు భారత భూగర్భ సర్వే శాఖ వారి వల్ల తెలుస్తున్నది.

ఇంతవరకూ ఈ ప్రాంతంలో నాలుగు పొరల్లో బొగ్గు వున్నట్లు తేలింది.

ఈ ఖనిజం ఓండాల్ దగ్గర కూడా ఉన్నట్లు కనుక్కున్నారు. ప్రసిద్ధమైన రాణిగంజ్ బొగ్గు గనుల భారీ యిర్కడి వరకూ వ్యాపించిందని సర్వే వారి అభిప్రాయం. ఇక్కడ నిలువవుండే బొగ్గు 5.26 మిలియన్ టన్నులు. ఇదికాక యింకా యేటేటా బొగ్గు భూగర్భంలో వుందని అనుమానంవుంది.

ఓండాల్ ప్రదేశంలోను, నర్సమూడ పైకజోరా క్రింది భాగాలలో ఉండే బొగ్గు పొరలలో బొగ్గు అంత మేలురకమైనది కాదు. కాని పైకజోరా పై భాగంలోను, దిగువకజోరా కాండ హిల్, టాప్చిరెండా బొగ్గు పొరలలో మేలురకం బొగ్గు లభిస్తుంది.

మున్నూరుకాపు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు

సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జూన్ 20

మున్నూరుకాపు యువక మండలి ప్రధానకార్యదర్శి శ్రీ ఇసారపునర్సింగరావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"గడిచిన సంవత్సరాలలో వలెనే ఈ యేడాది కూడా మున్నూరు కాపు యువకమండలి విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వటానికి నిశ్చయించుకొన్నది. పుస్తకాలు కావలసిన విద్యార్థులు తమ బస్తీ యువక మండలుల ద్వారా కేంద్ర కార్యాలయానికి జూన్ 30వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి."

ఢేబర్ కేరళ పర్యటన

(1వ పేజీ తరువాయి)

ఢేబర్‌తో చర్చలు పూర్తి కానిచో వెంటనే శ్రీమతి గాంధీ తాంత్రం బయల్దేరి వెళ్ళారు.

శ్రీ ఢేబర్ కూడా వ్యాఖ్యానాలు చేయటానికి నిరాకరించారు. నివేదిక ఎన్నటికి సిద్ధమవుతుందో కూడా చెప్పలేదు.

పార్లమెంటరీ బోర్డు చర్చ

ఢేబర్ నివేదిక నాధారం చేసుకొని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఈ నెల 25 నాడో 26 నాడో కేరళ పరిస్థితిపై చర్చ జరపగలదని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు.

కేరళ పర్యటన ముగించి వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ కూడా చర్చలలో పాల్గొంటారట.

ఈ రోజు రాత్రికి శ్రీ ఢేబర్ ఢిల్లీ ప్రయాణమై వెళ్ళారు.

కన్ననూర్, జూన్ 19

"ప్రత్యక్ష చర్య" ఆందోళన సందర్భంగా నేడు ఇక్కడ 16 మంది బాలికలతో సహా 146 మందిని పోలీసులు నిర్బంధించారు.

భూమి అంతరాంతర్భాగంలోని వేడి

మాస్కో, జూన్ 20

భూమి అంతరాంతర్భాగపు వేడి దాదాపు 5,000 లేదా 6,000 సెంటిగ్రేడ్ డిగ్రీలు ఉంటుందని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు రుజువుచేసారు.

కరిగిన స్థితిలోఉండే భూమండలపు అంతరాంతర్భాగం యొక్క వేడి 10,000 డిగ్రీలు ఉంటుందని ఇదివరకు భావించబడుతుండేది. కొన్ని సంవత్సరాలక్రితం బుల్లార్డ్, సైమన్ అనే బ్రిటిష్ విజ్ఞాన శాస్త్రవేత్తలు అభావం పొరపాటనీ, భూమి అంతర్భాగం 8,000 లేదా 4,000 డిగ్రీల వేడిలో ఉండవచ్చుననీ నిర్ణయించారు.

కాని బ్రిటిష్ విజ్ఞాన శాస్త్రవేత్తలు గూడా పొరబడ్డారని నేడు సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు రుజువుచేసారు.

సిల్చార్ జిల్లాలో వరద బీభత్సం

సిల్చార్, (అస్సాం). జూన్ 19

సిల్చార్ జిల్లాలో బారక్‌నది, దాని ఉపనదులు పొంగటం వల్ల 500 గ్రామాలు జలమయమైనాయి.

వరదలవల్ల పంటలు నష్టం కావటమేగాక నాలుగు లక్షల మంది ప్రజలు నివాస వసతి కోల్పోయారు.

గత కొద్ది రోజులుగా ఇక్కడ పరిసర పర్వతాలలో కుంభ వర్షాలు కురవటం వల్ల నదులకు వరదలు వచ్చాయి.

అందరికంటె ఎక్కువగా నష్టపడినది తూర్పు బెంగాల్ శాంతిశిబిరాలు. వల్లపు ప్రాంతాలలో గుడారాలు, పూరిగుడిసెలు వేసుకొని జీవిస్తున్న వీరంతా ప్రస్తుతం నిరాశ్రయులైనారు.

1947 తర్వాత ఇంత పెద్దగా ఇది వరకు ఎన్నడూ వరదలు రాలేదు.

కేరళ ప్రభుత్వ విధానానికి ఆక్షేపణ

ఈనెల 28 వ తేదీన దేశమంతటా కాథొలిక్ మతస్థుల సభలు

బొంబాయి, జూన్ 20

కేరళప్రభుత్వం కాథొలిక్ మతస్థులను కూర్చుండగా ఆణగద్రొక్కటానికి ప్రయత్నిస్తున్నందుకు ఆక్షేపణగా ఈనెల 28 వ తేదీన దేశమంతటా బహిరంగసభలు జరపాలని భారతీయ కాథొలిక్ యూనియన్ ఉపసంఘాలన్నింటికి లేఖలు వ్రాసినది.

కేరళలో పోలీసుకాల్పులు జరగటంపై విచారణ అవసరమని బహిరంగ సభలు తీర్మానించాలనికూడా లేఖలలో పేర్కొనబడినది.

ఇందిరాగాంధీ మద్రాసు రాక

మద్రాసు, జూన్ 20

మధురజిల్లా గాంధీగ్రామంలో వచ్చే సోమవారం నాడు ఒక సహకార శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేయటానికి వెడుతూ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతిఇందిరాగాంధీ నేడిక్కడికి వచ్చారు.

త్రివేంద్రం నుంచి ఢిల్లీ వెళ్ళటానికి గాను నేడే సాయంకాలం ఇక్కడికి రానున్న శ్రీ ఢేబర్‌తో చర్చలు జరపవచ్చునని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు ఇండియా ఆక్షేపణలు

న్యూఢిల్లీ, జూన్ 20

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పశ్చిమకారియా ప్రాంతంలో కాల్పులు జరిపినందుకు పాకిస్తాన్‌లోని భారత హైకమిషన్ పాక్ ప్రభుత్వానికి ఆక్షేపణలు తెల్పినట్లుఅధికారికంగా తెలిసినది.

తూర్పు ఆల్జీరియాలో ఘోరాటం

శాన్ ఫ్రాంసైస్ (తూర్పు ఆల్జీరియా,) జూన్ 19

గత రెండు రోజులుగా తూర్పు ఆల్జీరియా ప్రాంతంలో ఫ్రెంచి సైన్యాలకు జరిగిన పోరాటంలో 86 మంది తిరుగుబాటుదారులు మరణించారనీ, 84 మంది బందీలైనవారనీ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించబడినది.

ఉద్యమం విరమించే ప్రసక్తే లేదు

(1వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు.

శ్రీ మన్నాత్ పద్మనాభన్ ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని ఎన్నిత్యాగాలైనా చేసి అధికారంలో నుంచి తొలగిస్తామని, ఎవ్వరు వచ్చినా ఉద్యమాన్ని నిరోధించటం జరగదనిఖండితంగా ప్రకటించారు.

వివిధ ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ చేసినందుకు నేడు పోలీసులు మొత్తం 700 మందిని తొలగించారు."

కొట్టాయంలో ఇలా అరెస్టు చేయబడిన వారి సంఖ్య అత్యధికంగా, అంటే 255 ఉంది.

విమోచన సమర సమితి అంచనా ప్రకారం ఇప్పటికి నాల్గు వేల మంది జైలుకు పంపబడి ఉంటారని అన్నారు.

మలయత్తూరు పంచాయతీ అత్యవసర సమావేశాన్ని జరిపి జూన్ 15 పోలీస్ కాల్పులపట్ల తీవ్ర ఆక్షేపణ ప్రకటించి, న్యాయవిచారణ జరపించాలని కోరనుంది. ప్రభుత్వం విచారణ జరపించకపోతే పంచాయతీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా లివ్వాలని తీర్మానించబడింది.

అల్లెప్పీజార్ అపోసిషేషన్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని తీర్మానించింది.

తొడుపుడి యువజన మండలి కాంగ్రెస అధ్యక్షుడు శ్రీ పి.ఎ. అబ్రహమ్ మీనన్ అరెస్టు చేయబడినారు.

కొట్టాయం మునిసిపల్ చైర్మన్ మంత్రివర్గం వెంటనే రాజీనామా ఇవ్వాలని కోరనుంది.

కాలికట్‌లో బాదం రోజుల వరకు సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిషేధిస్తూ మేజిస్ట్రేట్ ఒక ఉత్తర్వు జారీ చేశారు.

త్రివేంద్రంలో అజయఘోష్ ఒక ప్రకటన చేస్తూ ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ వారిని "ప్రమాదకరమైన మార్గం నుంచి" తప్పించగల్గుతారన్న ఆశాభావం ప్రకటించారు.

డల్హౌస్, జూన్ 19

నిన్నటిదినం ఇక్కడ రెండు వీర్ దుర్గాలవద్ద గుమికూడిన ఆఫ్రికన్ మహిళలపై పోలీసు కాల్పులు జరగిన ఫలితంగా ముగ్గురు మరణించారు. నిన్నటిదినం 30 దుర్గాలాలకు నిప్పుపెట్టబడినది. నేడుకూడా రెండు దుర్గాల వద్ద ఆఫ్రికన్ స్త్రీలు గుమికూడారు. పోలీసుబందోబస్తీ తీసుకుతున్నారు

బొంబాయి, జూన్ 19

చిన్నరకం ఇంజనీరింగ్ వస్తువులు, కుట్టుమిషన్లు, నుంచులు మొదలైనవాటిని అరబ్ సమష్టికి భారతదేశం నుంచి దిగుమతి చేసుకోవాలనుకొంటున్నదని కైరోలోని భారత రాయబారి (శ్రీ ఆర్. కె. నెహ్రూ) నేడిక్కడ అన్నారు.

ఎర్నాకులం, జూన్ 19

నేడు ఉదయం ఇక్కడ విద్యాశాఖ కార్యాలయం వద్ద జరిగిన పికెటింగ్ సందర్భంగా కానిస్టేబుళ్ళు శ్రీ ఆంథోనీపై దాడి చేయగా వలంటీర్లు అరెస్టు చేయబడ్డారు. ఎర్నాకులం పట్టణంలో నేడు మొత్తం 97 మంది అరెస్టయినారు

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రతిచోట కూడా సంచలనాన్ని కలిగిస్తున్న ఈ అద్భుత చిత్రం గురించి పత్రికల వారి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి...

"మైమరపించే సంగీతాన్ని, మంచి నటనను కలిగిన ఈ చిత్రం కమల వండువగా ఉంది" — సంజే స్టాండర్డ్.

"అత్యద్భుతమైన సంగీతాన్ని కూర్చి విశేషప్రతిభకు చూపిన సంగీత దర్శకులు శంకర్ జైకిషన్‌లు అభినందనీయులు" — టైమ్స్ ఆఫ్ ఇండియా.

"నటీనటు లందరిలోను దేవానంద్ నటన చిత్రం మొత్తానికి చాలా బాగుంది" — భారత జ్యోతి.

"లవ్ మ్యారేజ్ ఇంపైన సంగీతంతో నిండిన కథ" — బ్లిట్జ్.

"పేరుకు తగినట్లుగా ప్రణయంతోనిండిన చిత్రం" — నవభారత్ టైమ్స్.

"లవ్ మ్యారేజ్ చిత్రం యువతీ యువకులకు అహ్లాదాన్ని కలిగించేదిగా ఉంది" — బాంబే సమాచార్.

"ఒక ఇన్నింగ్స్ విజయాన్ని సాధించిన బాక్సాఫీస్ చిత్రం" — జనశక్తి

సుబోధ్ ముఖర్జీ సమర్పించు

లవ్ మ్యాారేజ్

దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రొణోతి ఘోష్

దర్శకత్వం సుబోధ్ ముఖర్జీ — సంగీతం శంకర్ జైకిషన్

ప్యాలెస్ హైదరాబాద్ — నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 — రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా సికిందరాబాద్ — నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 — రేపు 3 ఆటలు: 6-30, 9-30

బాల్కనీ(రు. 2-50) తంగతి టిక్కెట్లు ముందుగా ఉ॥ 10-00 గంటల నుంచి ఇవ్వబడును.

(IRUPIX) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

హైదరాబాద్‌లో నిర్మించబడిన మొట్టమొదటి తెలుగు చిత్రం

కఠినమైన జీవితమార్గాన్ని స్వీకరించి ఆడుగడుగునా అవమానములపాలై ఇతరుల సుఖంకోసం తన సర్వస్వాన్ని త్యాగంచేసిన ఒక స్త్రీ కరుణామయ గాథ.....

తెలుగువారి సాంప్రదాయాలను ప్రతిబింబింపచేసే చిత్రం

(NIMA)

నవశక్తి పిక్చర్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

అరుణ, గుమ్మడి, గిరిజ, నాగభూషణం, రమణారెడ్డి, సూర్యకళ, కృష్ణారావు, ఆదోని లక్ష్మి, మంగళ, పెరుమాళ్లు, ఇటుంబాబు

నిర్మాత పి. గంగాధరరావు — దర్శకత్వం బి. రామిరెడ్డి — సంగీతం అవ్వధామ

స్టూడియో: శ్రీ సారథి (హైదరాబాద్)

సాగర్ హైదరాబాద్ — చిత్ర సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

తర్వాత చిత్రం మార్కండేయ వరంగల్

— నవయుగ రిలీజ్ —